తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

13 జనవరి 2025

సంపుటి : 203

సంచిక : 210

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# ఎన్నికలప్పుడే రాజకీయాలు

## పార్టీలు వేరైనా రాష్ట్ర ప్రయోజనాలే మిన్న

- కేంద్రాన్ని ఒప్పించి అభివృద్ధి ప్రణాళికలకు అనుమతులు ఇప్పించండి
- విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలి
- అక్కడి నుంచే నాయకులు పుట్టుకురావాలి
- ఉనిక పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ తరంగాలు

ఎవరు ఏపార్టీలో ఉన్నా రాష్ట్ర ప్రయోజనాల వద్దకు వచ్చేసరికి ఏకం కావాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడు నుంచి ఈ సంప్రదాయాన్ని మనం అందిపుచ్చుకోవాలని చెప్పారు. జల్లికట్టు విషయంలో ఇబ్బంది వస్తే, పార్టీలకు అతీతంగా అక్కడి రాజకీయనేతలు అంతా ఐక్యమై సమస్యను పరిష్కారం చేసుకున్నారని గుర్తుచేశారు. ఆ రాష్ట్రం నుంచి 39 మంది ఎంపీలు

-మిగతా 2 లో



# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- రక్తంతో తడుస్తున్న దండకారణ్యం

రాయ్‌పూర్: తరంగాలు

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్లు కొనసాగుతున్నాయి. బీజాపూర్ జిల్లాలో ఆదివారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం

-మిగతా 2 లో



# రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారు

- రైతుల్ని ఈ ప్రభుత్వం నట్టేట ముంచింది :మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీశ్‌రావు
- రాష్ట్రపతి పాలన పెట్టాలని కేంద్రానికి సూచన

సిద్ధిపేట తరంగాలు

రైతుల్ని ఈ ప్రభుత్వం నట్టేట ముంచిందని, సిగ్గులేకుండా సంబరాలు చేయమంటున్నారని, రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేదని, బహిరంగ చర్చకు తాను

-మిగతా 2 లో



# ఐదేండ్లలో పాలమూరు సమగ్రాభివృద్ధి

- 12 లక్షల ఎకరాలకు నీళ్లు పారిస్తాం రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తాం
- భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం
- నాగర్‌కర్నూల్ జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మహబూబ్‌నగర్ తరంగాలు

పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఐదేండ్లలో పాలమూరును సమగ్రాభివృద్ధి

-మిగతా 2 లో



# కౌశిక్ రెడ్డి VS సంజయ్..

- అధికారిక కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, సంజయ్‌ల మధ్య వాగ్వాదం
- దుర్భాషలాడుకుంటూ ఒకరినొకరు తోసుకున్న వైనం
- అడ్డుకున్న మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు..
- కౌశిక్‌రెడ్డిని బలవంతంగా బయటకు పంపిన పోలీసులు
- రసాభాసగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రివ్యూ మీటింగ్

కరీంనగర్

సంక్షేమ పథకాల అమలుపై కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమీక్షాసమావేశం రసాభాసగా మారింది. జగిత్యాల ఎమ్మెల్యే

-మిగతా 2 లో



# రైతు భరోసా మార్గదర్శకాలు విడుదల

## - 26 నుంచి ప్రారంభం


హైదరాబాద్

సంక్రాంతి పండుగకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపికబురు అందించింది. రైతు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈనెల 26 నుంచి రైతు భరోసా పథకాన్ని అమలు చేయనున్నట్టు ఈమేరకు ఆదివారం వ్యవసాయ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు రూ.12వేలు ఇస్తున్నట్టు పేర్కొంది. భూభారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు

-మిగతా 2 లో

# స్వల్పదూరంలో స్పేడెక్స్ ఉపగ్రహాలు

## -ఇస్రో ప్రకటన



శ్రీహరికోట

నింగిలో డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రయోగించిన స్పేడెక్స్ ఉపగ్రహాలు అత్యంత సమీపానికి చేరుకున్నాయని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) ప్రకటించింది. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టింది. తాజాగా వీటిని 15 మీటర్ల సమీపానికి తీసుకొచ్చి..

-మిగతా 2 లో

# మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి

- ఆదివారం రాత్రి 7.40 గంటలకు మరణించినట్టు నిమ్స్ వైద్యులు ధృవీకరణ



హైదరాబాద్

నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం (72) అనారోగ్యంతో కన్నుమూశారు. డయాబెటిస్, హైపర్‌టెన్షన్, క్రానిక్ కిడ్నీ డిసీజ్ తదితర మల్టీపుల్ వ్యాధులతో బాధపడుతున్న ఆయన గత నెల 22న నిమ్స్‌లో చేరారు. మొదట్లో ఆయన శరీరం వైద్యానికి సహకరించినా ఆ తర్వాత

-మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# ఎన్నికలప్పుడే రాజకీయాలు..

(మొదటి తరువాయి)

వేర్వేరు పార్టీల నుంచి పోటీచేసి, విజయం సాధించినా, వారంతా పార్లమెంటులో తమ మాతృభాష తమిళంలోనే ప్రమాణస్వీకారాలు చేశారని చెప్పారు. అలాంటి స్ఫూర్తిని తెలుగు ప్రజలు, రాజకీయనాయకులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగరరావు 'ఉనిక' పేరుతో రాసిన ఆత్మకథ పుస్తకాన్ని ఆదివారంనాడిక్కడి ఓ హెూటల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఒడిశా గవర్నర్ కే హరిబాబు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజరుకుమార్, రాష్ట్రమంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, సీనియర్ జర్నలిస్ట్ కే రామచంద్రమూర్తి, ఎమ్మెస్కో ప్రచురణ సంస్థ అధినేత విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు సహా రాజకీయపార్టీల పాతతరం నాయకులు పలువురు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఈ తరహా కార్యక్రమాలు విరివిగా జరగాలని ఆకాంక్షిస్తూ పుస్తక రచయిత చెన్నమనేని విద్యాసాగరరావును ప్రత్యేకంగా అభినందించారు. తన 35 ఏండ్ల రాజకీయ జీవితంలో ఆదర్శంగా తీసుకున్న నాయకులందర్నీ ఒకే వేదిక మీద కలిసే అవకాశం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో కార్పొరేటర్‌గా గెలిస్తేనే వివిధ ఆరోపణలు ఎదుర్కోవడం సర్వసాధారణంగా మారిందనీ, కానీ ఐదు దశాబ్దాలు రాజకీయ జీవితం గడిపిన విద్యాసాగరరావు ఎలాంటి మరక లేకుండా ఆదర్శవంతంగా ప్రజలకు చేరువ అయ్యారని ప్రశంసించారు. ఉస్మానియా యూనివర్సిటీ రాజకీయాల్లో జార్జిరెడ్డి, విద్యాసాగర్‌రావు నమ్మిన సిద్ధాంతం కోసం గట్టిగా నిలబడ్డారనీ, కానీ ప్రస్తుతం ఆ యూనివర్సిటీలు ఉనికి కోల్పోయేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. యూనివర్సిటీల్లో విద్యార్థులు రాజకీయాల్లో ఉండటం అవసరమని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాటాలు చేశారనీ, వారు రాజకీయాల్లో క్రియాశీలంగా ఉండాలని తాను కోరుకుంటానని చెప్పారు. అక్కడి నుంచే రాష్ట్ర నేతలు ఎన్నిక కావాలనీ, అప్పుడే సమర్థవంతమైన నాయకత్వం వస్తుందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో సిద్ధాంతపరమైన భావజాలం లేకపోవడం వల్లే నేడు పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని అన్నారు. కేవలం ఏదో ఒక పదవి కోసం పార్టీలు మారుతున్నారనీ, దీనిపై తానింతకు మించి మాట్లాడటం సముచితం కాదని తెలిపారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన రాజకీయాలు చేస్తేనే పార్టీలకు కట్టుబడి ఉంటారనీ, రాష్ట్రంలో ఆ తరహా రాజకీయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అంటే ప్రతిపక్షం, పాలక పక్షం కాదనీ, 119 మంది ఎమ్మెల్యేలు కలిస్తేనే ప్రభుత్వమని వివరణ ఇచ్చారు. ప్రభుత్వంలోని లోపాలను ఎత్తి చూపించడం ప్రతిపక్షం ప్రధాన పాత్ర అనీ, కానీ కాల క్రమంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంటులో పాలక పక్షానికి, ప్రతిపక్షానికి మధ్య ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు కమ్యూనిస్టులు, బీజేపీ, ఇతర పార్టీల నాయకులు జోక్యం చేసుకొని సలహాలు, సూచనలు ఇస్తూ, సభా సాంప్రదాయాలను కొనసాగించేవారని గుర్తుచేసుకున్నారు. తమ ప్రభుత్వం ఇప్పుడు ఆ స్ఫూర్తితోనే పనిచేస్తుందనీ, 13 నెలల్లో ఇప్పటి వరకు అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష సభ్యుల్లో ఏ ఒక్కరినీ బహిష్కరించలేదని చెప్పారు. గోదావరి జలాల కోసం అప్పట్లో సీహెచ్ విద్యాసాగరరావు పాదయాత్ర చేశారనీ, దానికి కొనసాగింపుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును తీసుకువచ్చారని ఉదహరించారు. అయితే గోదావరి జలాల వినియోగం ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదనీ, వాటిని సాధించేందుకు మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగరరావు సలహాలు, సూచనలు తమకు ఎంతో అవసరమని అన్నారు. మహారాష్ట్రలో ముంపుకు గురయ్యే భూములకు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడమని తానే గతంలో కోరానని గుర్తుచేశారు. తుమ్మడి హెట్టి దగ్గర భూసేకరణ కోసం ఆయన సహకారాన్ని తీసుకుంటామని చెప్పారు. భేషజాలు లేకుండా, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలిసి, సహకారం తీసుకుంటానని స్పష్టంచేశారు. రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తయారు చేయడం కోసం సహకరించాలని తాను ప్రధాని మోడీని కోరానని తెలిపారు. రాష్ట్రంలో 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తుందనీ, ఆ నగరం విశ్వనగరంగా మారాలంటే రీజినల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్ కావాలన్నారు. తెలంగాణకు తీర ప్రాంతం లేదు కాబట్టి డ్రైపోర్టు కావాలనీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందనీ, తాము అమరావతితో పోటీ పడట్లేదనీ, న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ నగరాలతో పోటీ పడతామని వివరించారు. దానికోసం మెట్రో రైల్‌కు అనుమతులు తెచ్చుకోవాల్సి ఉందన్నారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం ఉన్నా, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా ప్రధాని మోడీ మెట్రోరైళ్లకు సహకారాన్ని అందించారని గుర్తుచేశారు. ఈ విషయాల్లో ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రభావితం చేయగలిగిన నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర మంత్రులు బండి సంజరు, జీ కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత వినోద్‌కుమార్ వంటి నాయకులు పార్టీలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. వచ్చే కేంద్ర మంత్రివర్గ సమావేశంలో హైదరాబాద్ మెట్రోకు అనుమతి ఇస్తే బాగుంటుందని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచడం కోసం 75 ఐటీఐలను ఐటీసీలు మారుస్తున్నామన్నారు. రూ.2,100 కోట్లతో టాటా సంస్థ యువతకు శిక్షణ, ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చిందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కోసం వివిధ మార్గాల్లో రూ.600 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేశామనీ, ఈ ఏడాది జూన్ రెండవ తేదీలోపు యూనివర్సిటీ భవన నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఒలంపిక్స్‌లో పతకాలు తేలేకపోయిందనీ. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచే బంగారు పతకాలు తేవడం ప్రారంభంకావాలని కోరుకుంటూ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# కౌశిక్‌రెడ్డి VS సంజయ్

(మొదటి తరువాయి)

డాక్టర్ సంజయ్ ప్రసంగిస్తుండగా.. 'నువ్వు ఏ పార్టీయో ముందు చెప్పు' అంటూ హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అడ్డుకున్నారు. అందుకు 'నేను కాంగ్రెస్ పార్టీయే' అంటూ బదులివ్వగా కౌశిక్‌రెడ్డి అభ్యంతరం తెలపడంతో ఇరువురి మధ్య మాటలతూటాలు పేలాయి. ఒక దశలో ఇద్దరూ ఒకరినొకరు తోసుకుంటూ దుర్భాలాడుకున్నారు. పరిస్థితి చేయిదాటిపోకుండా వెంటనే ముగ్గురు మంత్రులు, ఇతర సహచర ఎమ్మెల్యేలు అడ్డుకుని పోలీసుల చేత కౌశిక్‌రెడ్డిని బయటకు పంపించడంతో పరిస్థితి సద్దుమణిగింది. రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి కరీంనగర్ కలెక్టరేట్‌లో కార్యాచరణ ప్రణాళిక- సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు సహా అధికార, విపక్షపార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

సమావేశ ప్రారంభంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రసంగం ప్రారంభించగానే.. పక్కనే ఉన్న బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి%ొ%'ముందు నువ్వు ఏ పార్టీయే చెప్పాలి' అని ప్రశ్నించారు. ఇందుకు బదులిస్తూ 'నేను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేను' అని సంజయ్ సమాధానం ఇవ్వగా కౌశిక్‌రెడ్డి అభ్యంతరం తెలిపుతూ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ఒక దశలో పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్ ఒకరినొకరుతోసుకుంటూ 'నువ్వెంతరా..! అంటే నువ్వెంతరా!' అనుకుంటూ బూతుపురాణం అందుకున్నారు. కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సైతం కౌశిక్‌రెడ్డిని వారించే ప్రయత్నం చేశారు. చివరికి ఆయనను బయటకు తీసుకెళ్లారు.

అధికారులు, పోలీసులకు కౌశిక్‌రెడ్డి వార్నింగ్

'బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేనని చెప్పుకుంటున్నారు. మా పార్టీ తరుపున గెలిచి కాంగ్రెస్ తరుపున మాట్లాడితే మేం చూస్తూ ఊరుకోవాలా?' అంటూ హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. రివ్యూ సమావేశం నుంచి బయటకొచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు భరోసా రూ.15వేలకు బదులు రూ.12వేలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయాలు ప్రశ్నించేందుకు వచ్చిన తనను అడ్డుకుంటారా? అంటూ అధికారులకు, పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. 'మీకు జీతాలు పెంచింది. వాహనాలు సమకూర్చింది. స్టేషన్లను ఫైవ్‌స్టార్‌లా తీర్చిదిద్దింది కేసీఆర్ అన్న సంగతి మరిచిపోయారా?. మరో మూడేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. అప్పుడు ప్రతికారం తీసుకోవాల్సి వస్తుంది'అంటూ హెచ్చరించిన తీరు, రివ్యూ మీటింగ్‌లో సంజయ్‌పై తూలిన మాటల వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది.

కౌశిక్ వ్యవహారంపై తీవ్ర అసహనం

హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి స్వయంగా బంధువు, సోదరుడైన రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలోనే దూకుడు ప్రదర్శించారు. అధికారికంగా జరుగుతున్న సమీక్షా సమావేశంలో పార్టీల ఫిరాయింపుల విషయాలను ప్రస్తావనకు తీసుకురావడంతో మీటింగ్ కాస్త పొలిటికల్ వార్‌గా మారింది. కౌశిక్‌ను బయటకు పంపిన తరువాత మీటింగ్ రసాభాసపై మంత్రులు, ఇతర ఎమ్మెల్యేలు స్పందించారు.

# ఐదేండ్లలో పాలమూరు సమగ్రాభివృద్ధి

(మొదటి తరువాయి)

చేస్తామని, ఇందుకోసం రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తామన్నారు. ఆదివారం మల్లు భట్టి విక్రమార్క నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించి సుమారు రూ. 89.41 కోట్ల నిధులతో మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభం, ఐదు విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపనలు చేశారు. డిప్యూటీ సీఎంకు జిల్లా ముఖద్వారం వద్ద నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే కూచికుల్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. తిమ్మాజిపేట, మరికల్ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. పొదిరెడ్డిపల్లిలో విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు తాగు, సాగు నీరు అందించటం కోసం కృష్ణా నదిలో ఉన్న ప్రతి నీటి చుక్కనూ వినియోగించుకోవడానికి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రజా ప్రభుత్వం వెనుకాడదన్నారు. రూ. 38వేల కోట్లతో మొదలుపెట్టిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి నిర్వాసితులకు అన్యాయం చేసిందన్నారు. భూసేకరణ నిధులను ప్రాధాన్యత క్రమంలో నిర్వాసితులకు తమ ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీని అమలు చేస్తామన్నారు. తమ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు నీళ్లు పారిస్తుందని చెప్పారు. మహిళలకు ఐదేండ్లలో లక్షకోట్లు వడ్డీ లేని రుణాలను అందిస్తామన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామహేశ్వర, చేన్న కేశవ ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. రైతు భరోసా పెట్టుబడి పదివేల నుంచి 12 వేలకు పెంచుతూ రైతులకు అందించబోతున్నట్టు తెలిపారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమం ఈనెల 26 నుంచి మొదలు కాబోతుందని చెప్పారు. విద్యుత్ శాఖలో అత్యవసర సమస్యల పరిష్కారం కోసం 1912 నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పేదలకు 5 లక్షల రూపాయలు ఇవ్వబోతున్నట్టు తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

ఉదయం భద్రతా సిబ్బంది బృందం యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపడుతుండగా కాల్పులు జరిగాయని బస్తర్ ఐజీ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో జిల్లా భద్రతా బలగాలు (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), డిస్ట్రిక్ట్ ఫోర్స్‌కు చెందిన సిబ్బంది పాల్గొన్నారని వివరించారు. ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలతో పాటు పలు ఆయుధాలు, పేలుడుపదార్థాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని వెల్లడించారు. గతేడాది వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 219 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఏడాది ప్రారంభంలో 12 రోజుల వ్యవధిలో 12 మంది మావోయిస్టులను ప్రభుత్వం మట్టుబెట్టింది. దండకారణ్యంలో రక్తమోడుతున్న తీరుతో అడవిపుత్రుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారు

(మొదటి తరువాయి)

సిద్ధమని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం గుండు సున్న అని, కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు ఇవ్వలేదని నిలదీయాలని రైతులకు సూచించారు. కనపడ్డ దేవుళ్లందరి మీద ఒట్టు పెట్టి రైతు రుణమాఫీ అన్నాడు.. ఏడాది గడిచినా ఇంతవరకు రైతు రుణమాఫీ కాలేదన్నారు. పది పంటలకు బీమా అని చెప్పి ఒక్క పంటకే ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా రైతులు తిడుతున్నారన్నారు. ప్రజల దృష్టి మళ్లించడానికి సీఎం హింస రాజకీయాలు చేస్తున్నారన్నారు. యాదాద్రిలో దాడులు చేస్తున్నవారిని, పోలీసులే ప్రోత్సహిస్తున్నట్టు కనిపిస్తుందన్నారు. కౌశిక్ రెడ్డి, అల్లు అర్జున్ ఇండ్లమీద దాడులు, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలపైనా కాంగ్రెస్ గుండాలు దాడులు చేశారన్నారు. ముఖ్యమంత్రి మౌనం ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్టుగా ఉందన్నారు. రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని, తమ ఓపికను బలహీనంగా తీసుకోవద్దని, ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదన్నారు. రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగిందని, రాష్ట్రపతి పాలన పెట్టయినా రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని కేంద్రాన్ని కోరారు. మతకలహాలు కూడా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుకు హుస్సేన్, గుండు భూపేష్, కొండం సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వల్పదూరంలో స్పేడెక్స్ ఉపగ్రహాలు

(మొదటి తరువాయి)

ఆపై 3 మీటర్లకు ఈ దూరాన్ని తగ్గించింది. ఈ ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి రెండు ఉపగ్రహాలను సురక్షితమైన దూరానికి జరిపినట్టు పేర్కొన్నది. ఈ డేటాను విశ్లేషించిన తర్వాత డాకింగ్ ప్రక్రియ చేపడతామని ఇస్రో ప్రకటించింది. అంతకు ముందు స్పేడెక్స్ ఉపగ్రహాల చిత్రాలను కూడా ఎక్స్‌లో పోస్టు చేసింది. ఆదివారం తెల్లవారు జామున 3.10 సమయంలో తొలుత ఈ ఉపగ్రహాలను 105 మీటర్ల దగ్గరికి చేర్చారు. అనంతరం అవి చేతులు కలపడానికి సిద్ధంగా ఉన్నాయని ఇస్రో పేర్కొన్నది. నింగిలో డాకింగ్ కోసం జంట స్పేడెక్స్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించింది. అవి 'హోల్డ్' దశలో ఉన్నాయి. ఎస్‌డీఎక్స్01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్02 (టార్గెట్) అనే ఈ రెండు ఉపగ్రహాలను గతనెల 30న పీఎస్‌ఎల్వీ రాకెట్ ద్వారా 475 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలోకి ప్రవేశపెట్టిన సంగతి విధితమే. 7, 9 తేదీల్లో వీటిని అనుసంధానం (డాకింగ్) చేసేందుకు నిర్ణయించినప్పటికీ.. వివిధ కారణాలతో అది వాయిదాపడింది. ఆ ప్రక్రియ ఇప్పుడు జోరుగా సాగుతున్నది.

# మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి

(మొదటి తరువాయి)

వెంటిలేషన్‌పై ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. క్రమంగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం రాత్రి 7.40 గంటలకు మరణించినట్టు నిమ్స్ వైద్యులు ధృవీకరించారు. 1996,1999,2004లో టీడీపీ నుంచి 2009లో కాంగ్రెస్ నుంచి విజయం సాధించారు. 2014లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆయన ప్రస్తుతం రాజీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆయన మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, భట్టి, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజరు, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నాయకులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు.

# రైతు భరోసా మార్గదర్శకాలు విడుదల

(మొదటి తరువాయి)

రైతుభరోసా సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతుభరోసా నుంచి తొలగించింది. ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాదారులు కూడా రైతుభరోసాకు అర్హులు అని ప్రకటించింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిర్వహించే డీబీటీ పద్ధతిలో రైతుభరోసా సహాయం రైతుల ఖాతాలో జమ చేయాలని నిర్ణయించింది. రైతుభరోసా పథకం వ్యవసాయశాఖ సంచాలకులు ద్వారా తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనుంది. ఎన్ఐసీ, ఐటీ భాగస్వామిగా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. జిల్లా కలెక్టర్లకు పథకం అమలు, ఫిర్యాదులతోపాటు వాటిని పరిష్కరించే బాధ్యతను అప్పగించింది. వ్యవసాయశాఖ కమిషనర్ తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. రైతు భరోసా పథకం ఉత్తర్వులు తెలుగులో జారీ చేయడం విశేషం.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్రం కుట్ర

**-వ్య.కా.సం. నేత ధనుంజయ నాయుడు**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి12,తరంగాలు**
వ్యవసాయాన్ని ధ్వంసం చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని,చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబు హర్యానా సరిహద్దులోని కానారీలో 47 రోజులు నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగత్ సింగ్ దలైవాలా ప్రాణాలు కాపాడాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం బొమ్మగాని ధర్మబిక్షంభవన్ లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరల చట్టం చేసి దలైవాల నిరాహార దీక్షను విరమింపజేసి అతని ప్రాణాలను కాపాడాలని. మొత్తం వ్యవసాయ రంగాన్ని కాపాడటానికి సమగ్రమైన శాసనం తేవాలని. వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులు కూడా సమగ్రమైన చట్టం రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిజంగా కేంద్రానికి రైతుల పైన వ్యవసాయ కూలీల పైన వారి అభివృద్ధి పైన నిబద్ధత ఉంటే సంవత్సరానికి 200 రోజుల ఉపాధి పని కల్పించాలని రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలని ఆయన కోరారు దలైవాలకేమైనా జరిగితే దానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు రెమిడాల రాజు, బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు సూర్యాపేట పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఉన్నారు.

## శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కేసముద్రం, జనవరి 12, (తరంగాలు)**
కేసముద్రం మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో ఆదివారం 'స్వామి వివేకానంద' జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుదిశల చాటిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అన్నారు. తన ఆధ్యాత్మిక, తత్వ బోధనలతో యువతలో నిరంతర స్ఫూర్తిని రగిలించి లేవండి మేల్కొండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి అని యువతకు సందేశాన్నిచ్చిన గొప్ప ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన ఎం జె ఫ్ నాయకుడికి పరామర్శ



**సూర్యాపేట జిల్లా బ్యూరో జనవరి 12, తరంగాలు**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కేంద్రంలో ప్రమాద వశాత్తు కొన్ని రోజులు క్రితం బైక్ ప్రమాదంలో గాయపడిన ఎం జె ఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు, మన తెలంగాణ విలేకరి ఒగ్గు విశాఖమాదిగని ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు ఆదివారం అతని స్వగ్రామం హుజూర్ నగర్ నియోజకవర్గం సర్వారం వెళ్ళి పరామర్శించారు..ఈ సందర్భంగా జరిగిన ప్రమాద ఘటనను అడిగి తెలుసుకుని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఎం జె ఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ,ఎంజేఫ్ హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొల్ల పూడి రాకేష్ కుమార్, రాయల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలలో విజేత కుక్కల నాగరాజు




**మఠంపల్లి, జనవరి12,తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో సంక్రాతి సందర్భంగా శ్రీవేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ సింగారపు సైదులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెస్ పోటీలలో మండలంలోని యాతవాకిళ్ల గ్రామానికి చెందిన హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్ స్సి సెల్ అధ్యక్షులు కుక్కల నాగరాజు విజయం సాధించారు. ఆయన విజయం పట్ల గ్రామఅంబేద్కర్ యువజన సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ ధన్వి రెస్టారెంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు నీలం దుర్గేష్

**స్వయం ఉపాధి మనిషి అభివృద్ధికి ఉపయోగపడే అవకాశం:నీలం దుర్గేష్**



**కేసముద్రం,జనవరి 12, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రంలో మండల రమేష్ ఏర్పాటు చేసిన రెస్టారెంట్ ను ఆదివారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు నీలం దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి అనేది మనిషికి ఎంతో అవసరమని ఇలాంటి మంచి ఆలోచనతో ముందుకెళ్తున్న రెస్టారెంట్ యజమాని రమేష్ కు ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా తోడు ఉండాలని ఆశీర్వదించి కేసముద్రం మండలంలో మంచి రుచికరమైన బిరియాని ని అందజేసి మంచి పేరు సంపాదించు కోవాలని రెస్టారెంట్ యజమానియానికి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవంలో దుర్గేష్ వెంట బండి ఉపేందర్,షేక్ ఇమ్రాన్, బండి రాజు,కొప్పెర రాజు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పి సిఎల్ కార్మికుల సమ్మె విజయవంతం

**-మేకల శ్రీనివాసరావు ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి**



**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి12, తరంగాలు**
సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏఐ టి యు సి అనుబంధ సంఘమైన హెచ్ పి సి ఎల్ ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఏడు రోజుల గా జరుగుతున్న సమ్మె వేతనాలు పెంచాలని ఇతర సమస్యల పైన నేటి ఏడు రోజులగా కొనసాగుతున్న సమ్మె ఆదివారం హెచ్ పి సి ఎల్ ఆయిల్ ట్యాంకర్ (ట్రాన్స్ పోర్టర్లతో) యాజమాన్యంతో పలుదపాలు జరిపిన చర్చలు ఈరోజు సఫలం కావడంతో ప్రతి నెల కార్మికుడికి ఉన్న వేతనం పైన 3000 అదనంగా ఇచ్చే విధంగా ఇరువురు యాజమాన్యం కార్మికుల పక్షాన ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు నాయకత్వంలో పరిష్కారానికి వచ్చినారు. ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకోవడం హర్షినియమని అలాగే యాజమాన్యం కూడా సహృదయంతో ఎలాంటి అర మరికలు లేని చర్చల ద్వారా సమస్యను పరిష్కరించడంలో వారి పాత్ర కీలకమని ఆయన కొనియాడారు ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ చర్చలలో యాజమాన్యం ప్రతినిధులుగా మతేన రమేష్, బ్రహ్మపల్లి శివ సోమశేఖర, హనుమంతరావు, విజయ్ కార్మిక ప్రతినిధులు ఏఐటీయూసీ నాయకులు హెచ్పీసీఎల్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె బాబా, నిమ్మల ప్రభాకర్, నాగరాజు సాయిబాబా, హలీమ్, లింగయ్య, గణేష్, వెంకన్న, సైదులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దళిత గిరిజనలకు పంచి ఇచ్చిన అసైన్డ్ భూములను కబ్జాకు ప్రయత్నం

**-కబ్జాదారుల వెనుక నర్మెట్ట ఎస్ హెచ్ ఓ , రాజకీయ పెద్దల హస్తం..?**

**-ఫిర్యాదును తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న నర్మెట్ట ఎస్ హెచ్ ఓ నీ సస్పెండ్ చేయాలి గిరిజన నాయకుడు యాకన్న రాథోడ్**



**జఫర్ఘడ్ ప్రతినిధి, జనవరి 12,(తరంగాలు):**
గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దళిత గిరిజన బిడ్డలకు ప్రభుత్వం అసైన్డ్ భూములు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలకు ప్రయత్నం చేశారు అని నర్మెట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే నర్మెట్ట ఎస్ హెచ్ ఓ నాగేష్ ఫిర్యాదు తీసుకోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంగం నర్సింహ రెడ్డి చెప్తే తీసుకుంటా అని చెప్పి బాధితులను భయపెట్టారు అని అన్నారు ఎస్ ఎచ్ ఓ నాగేష్ చట్ట విరుద్ధం ప్రవర్తిస్తున్నారు ప్రజాసౌమ్య విరుద్ధంగా ఉంటు బాధితులకు అన్యాయం చేస్తున్నారు అన్నారు వెంటనే ఉన్నత అధికారులు విచారణ జరిపి ఎస్ హెచ్ ఓ నాగేష్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.రెండు గ్రామాల శివారు ప్రాంతమది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఎనిమిది ఎకరాల పంచరాయి భూమి. ఆ స్థలం నుంచే రెండు గ్రామాలను కలిపే బాట.. రెండు ఊర్ల రైతులు అనాదిగా ఈ బాట వెంట రాకపోకలు సాగిస్తున్నారు. కానీ అకస్మాత్తుగా ఆ బాట మాయమైంది. అంతేకాదు. ఎనిమిదెకరాల పంచరాయి భూమి కూడా కనుమరుగైంది. ఈ తతంగంపై కొన్ని రోజులుగా పలువురు రైతులు అధికారులను సంప్రదిస్తున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు, పోలీసులు అక్రమార్కులకే వంత పాడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకెలితే.. జనగామ మండలం అడవికేశ్వాపూర్ గ్రామ శివారులో, నర్మెట మండలం బొమ్మకూరు గ్రామం సర్వే నంబర్ 70/1 పరిధిలో నాలుగు ఎకరాల పంచరాయి భూమి ఉంది. సుమారు మూడ్నాలుగు సంవత్సరాల క్రితం ఈ భూమి తమ పేరుపై ఉందని చెబుతూ కొందరు వ్యక్తులు సాగు చేసుకుంటున్నారు. రికార్డుల్లో తమ పేర్లే ఉన్నాయని, తమ వద్ద పాస్బుక్లు కూడా ఉన్నట్లు వారు చూపుతున్నారు. అయితే వారు చూపే భూమి బొమ్మకురు రిజర్వాయర్ లో పోయింది నష్ట పరిహారం కూడా అప్పుడు కాస్తులో ఉన్న గిరిజనులకు వచ్చింది అయితే అక్రమార్కులు సాగు చేస్తున్నది ప్రభుత్వ భూమిని అని రికార్డులను పరిశీలిస్తే తెలుస్తోంది. ఎనిమిది ఎకరాలు కబ్జాకు గురవడంతో గతంలో అక్కడ ఉన్న నక్ష బాట కూడా తొలగిపోయింది. ఈ విషయమై ఓ రైతు హైకోర్టును ఆశ్రయించగా నక్ష బాటను యథాస్థితిగా అక్కడే తీయాలని న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను అధికారులు పెడచెవిన పెట్టినట్లు ఆరోపణలున్నాయి. అన్నారు ఉత్తర్వులను ధిక్కరిస్తూ కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రి మరో చోట జేసీబీల సాయంతో గిరిజన రైతు మాలోత్ కిషన్ భూమిలో బాటను తీశారు. దీంతో అమాయక రైతులు తమ భూమిని కోల్పోవాల్సి వచ్చింది. కబ్జాదారులు ఒక తప్పును కప్పి పుచ్చుకోవడానికి మరో తప్పు చేయడంతో తాము బలి కావాల్సి వచ్చిందని రైతు కిషన్ వాపోయారు.కొన్ని రోజుల క్రితం మాలోత్ కిషన్ తన వ్యవసాయ పనులు చేస్తుండగా కొందరు అడవికేశ్వపూర్ గ్రామ వ్యక్తులు కిషన్ వ్యవసాయ పనులకు అడ్డుకొని దాడి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు మరియు తనకి భూమి లేదని రావద్దని భయం పెడుతున్నారని అన్నారు తను గిరిజనుడు అని తనకి పట్ట భూమి ఉందని వేడుకున్న దాడికి యత్నించినారు అట్టి విషయంలో నర్మెట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే ఎస్ హెచ్ ఓ రైతును ఇష్టం వచ్చినట్టు తిడుతూ ఫిర్యాదు దారుడు కిషన్ పై కేసు నమోదు చేసి జైల్ లో వేస్తా అని భూమి దగ్గర పోతే రౌడీ షీటర్ పెడుత అని బెదిరించారు ఫిర్యాదు దారుడిపై అసభ్య పదజాలంతో ప్రవర్తించిన ఎస్ హెచ్ ఓ నగేష్ పై ఉన్నత అధికారులు స్పందించి సస్పెండ్ చేయాలని కోరారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఎండు గంజాయి కలిగి ఉన్న వ్యక్తులు అరెస్ట్



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి12,తరంగాలు**
నల్గొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం సూర్యాపేటలోని హైటెక్ బస్టాండ్ పరిసరాల్లో సూర్యాపేట ఎక్సైజ్ పోలీసులు, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించినారు. ఈ తనిఖీలలో భాగంగా(1.7) కేజీల ఎండు గంజాయిని కలిగి ఉన్న ఒడిస్సా రాష్ట్రంలోని మల్కాన్గిరి కి చెందిన రఖల్ రే, సందీప్ గేన్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, రెండు కేసులు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినారని, తదుపరి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ఎక్సైజ్ సీఐ మల్లయ్య తెలిపినారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై సురేందర్ బెనర్జీ, డి రామకృష్ణ, డి శోభారాణి, స్వర్ణలతహెడ్ కానిస్టేబుల్ లు గఫూర్, నజీర్, ఖాలీద్, కానిస్టేబుళ్లు శ్రీను, వనజ,క్రాంతి, మోయిన్, శ్రీకాంత్, రామ్మూర్తి, నర్సింగ్,మహేష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నట శ్రీ కళా ప్రపూర్ణ డాక్టర్ గుంటి పిచ్చయ్యకు

**-తెలుగు కీర్తి ప్రతిభ పురస్కారం 2025**



**మఠంపల్లి, జనవరి12,తరంగాలు**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడకు చెందిన శ్రీ శ్రీ కళావేదిక ఫౌండర్ చైర్మన్ కవి రచయిత కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సంస్కృతిక సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నది అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రంగస్థలం నటులు డాక్టర్ గుంటి పిచ్చయ్య తెలుగు కీర్తి ప్రతిభా పురస్కారం 2025 కు ఎంపికైనారు. అదేవిధంగా మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి కళాబ్రహ్మ కళా రత్న జాతీయ పురస్కారం 2024 (గ్లోబల్ స్టార్) ను ప్రధానం చేశారు డాక్టర్ గుంటి పిచ్చయ్య రెండు తెలుగు రాష్ట్రాలలో పలు సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందారు. గొప్ప కళాపోషకులుగా కీర్తి ప్రతిష్టలు పొందారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన హెూప్ స్వచ్ఛంద సేవాసమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి దైద వెంకన్న,అనిత ,కవి రచయిత సామాజిక కార్యకర్త హమీద్ ఖాన్ ,సింగర్ దుర్గ మల్లేష్ , లక్ష్మి,నీరుడు విజయ్ సామాజిక సాహిత్య కళాపోషకులు హర్షం వ్యక్తం చేశారు.

# అనాథాశ్రమంలో అన్నదానం



**జఫర్గడ ప్రతినిధి, జనవరి 12,(తరంగాలు):**
మండల కేంద్ర శివారు మా ఇల్లు ప్రజాధరణ అనాథాశ్రమంలోని విద్యార్థులకు బజ్జూరి సంతోష్ కుమార్-రేవతి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జఫర్ గడ్ మండల కేంద్రానికి చెందినసంతోష కుమార్ దంపతుల ప్రథమ పుత్రుడు జనక దత్త వర్ధంతిని పురస్కరించుకొని అతని జ్ఞాపకార్థం విద్యార్థులకు ఈ అన్న దాన కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు గాదె ఇన్నయ్య పుష్ప మాట్లాడుచూ ఇరువై ఏండ్ల చిన్న వయస్సులోనే జనకదత్త రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడం బాధకరమనిఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గంధ సోమయ్య, శ్రవణ్ కుమార్ సోమేశ్వర్ మణికాంత్,వెంకన్న, శ్రీనివాస్ రాజు పూర్ణచందర్,సతీష్, హరి శంకర్, నాగరాజు కృష్ణమూర్తి, సుధీర్ రమేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**-జాయింట్ కలెక్టర్ పి రాంబాబు**




**సూర్యాపేటజిల్లాబ్యూరో,జనవరి12,తరంగాలు**
స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ కార్యాలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ యువత వివేకనంద అడుగుజాడల్లో నడవాలని, ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత వివేకానందుని సందేశాలు విన్నంత మాత్రాన సరిపోదని, వాటిని యువత ఆచరించాలని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా ఉండి సంఘ సేవ చేయాలన్నారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని వారిని ఉత్తేజితుల్ని చేయడం ద్వారానే జాతి భద్రంగా ఉంటుందని వివేకానందుడు ప్రవచించారని గుర్తు చేశారు. సెలవు రోజుల్లో ఒక గంట పాటు విద్యార్థులను సమీకరించి వారిచే వివేకానందుడి గురించి మాట్లాడించాల ని, తద్వారా వ్యక్తిత్వ వికాసం తో పాటు సామాజిక పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. అనంతరం వివేకానందుడి వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మిమిక్రీ ఆర్టిస్ట్ నరేందర్ దేవరకొండ వివేకానంద మీద రచించి పాడిన పాట ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, యువజన క్రీడ యోజన అధికారి రామ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి పర్వతం శ్రీధర్, ఉపాధ్యక్షులు డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, తళ్ళమల హసేన్, చలమల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, గౌస్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు






**మహబూబాబాద్ బ్యూరో జనవరి 12( తరంగాలు)**
భారత జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా స్థానిక వివేకానంద సెంటర్ మానుకోటలో ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద162 వ జయంతి వేడుకలు భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భారత్ వికాస్ పరిషత్ మనుకోట శాఖ అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద సూక్తులు యువతకు ఎంతో ఆదర్శప్రాయమని ,రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యులు, వేదాంత యోగతత్వంలలో సమాజంపై అత్యంత ప్రభావమును కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు, రామకృష్ణ మఠం వ్యవస్థాపకులు అని వారి యొక్క కీర్తిని కొనియాడారు. కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ మానుకోట ప్రధాన కార్యదర్శి ఒబ్బిలిశెట్టి రామకృష్ణ, కోశాధికారి జై ప్రకాష్ లోయ, సౌత్ ఇండియా రీజినల్ సెక్రెటరీ వివి నాగేందర్, రాష్ట్ర బాధ్యులు ఎన్ ప్రభాకర్ రెడ్డి, గణేష్ కృష్ణ, ఉపాధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, సభ్యులు ద్వారకా దాస్ జవర్, సామ శ్రీనివాస్,ఆర్ఎస్ఎస్ మానుకోట జిల్లా సేవా ప్రముఖ్ కుదురుపాక వివేక్, ధర్మజాగరణ నగర ప్రముఖ్ రాణా శంకర్ , బిజెపి జిల్లా నాయకులు యాప సీతయ్య పటేల్ ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి, అధికార ప్రతినిధి ధార ఇందు భారతి, ఒద్దిరాజు రామచంద్రరావు,వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ ఆకారపు విశ్వనాథం, ఏబీవీపీ బాధ్యుడు ముఖేష్, బాలలు ప్రజ్వల్, అర్జున్ సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకే మఎస్ ) రెండు సంస్థల విలీనం








**మహబూబాబాద్ బ్యూరో జనవరి 12 (తరంగాలు)**
అఖిల భారత రైతుకూలీసంఘం(ఏఐకే మఎస్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా ఉన్న వి.కోటేశ్వరరావు,మండల వెంకన్న మరో ఏఐకే మాఎస్ అధ్యక్ష కార్యదర్శులుగా ఉన్న మామిడాల బిక్షపతి, గౌని ఐలయ్యల రెండు సంస్థలు ఈనెల 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విలీనం కానున్నాయి. స్థానిక బట్టు అంజయ్య భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించడమైనది. రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వరరావు, మామిడాల బిక్షపతి ప్రధాన కార్యదర్శులు మండల వెంకన్న, గౌని ఐలయ్యలు మాట్లాడుతూ నేడు వ్యవసాయ రంగం కుదేలవుతున్నదని రోజు రోజుకు సంక్షోభంలోనికి వెళుతున్నదని దీనికి ప్రధాన కారణం మన పాలకులే అన్నారు. నేడు నూతన మార్కెట్ వ్యవసాయ విధానాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు వ్యవసాయ రంగాన్ని ప్రైవేటు వారి చేతిలో పెట్టడానికి మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని దీనికి వ్యతిరేకంగా రైతాంగం ప్రజలు ఉద్యమించాలన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న ప్రభుత్వాలు రైతులు అప్పుల పాలవుతుంటే, ఆత్మహత్యలు జరుగుతుంటే ఎందుకు ఆపలేకపోతున్నారన్నారు. పచ్చటి పంట పొలాల మధ్యన ఈథనల్ కంపెనీల వలన వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి తీసుకుపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ కంపెనీల వలన గాలి నీరు కలుషిత మవడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఆహార సంక్షోభం ఏర్పడుతుందన్నారు. ప్రజా పోరాటాల మూలంగా నిర్మల్ జిల్లాలో దిలావత్ పూర్ లో నిర్మించే కంపెనీ ప్రభుత్వం రద్దు చేసింది రాష్ట్ర వ్యాప్తంగా 30 కంపెనీలకు పర్మిషన్ ఇచ్చింది అన్నారు. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్మిస్తుందని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలు రద్దు అయ్యేంతవరకు జరిగిన పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించింది అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన నల్ల చట్టాలు తీవ్ర తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంది అన్నారు దీన్ని వ్యతిరేకించాలన్నారు. మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా రైతాంగం కోరుతున్న కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పరిస్థితి లేదన్నారు. అమలు అయ్యేంతవరకు రైతాంగ ఉద్యమాలను తీవ్రం చేయాలని రైతు వ్యతిరేక విధానాలకు ప్రతిఘటించాలని అడవి హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకించాలన్నారు సమావేశంలో ఏఐకేమ ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్ కుమార్, రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గూగులోత్ సక్రు గుజ్జు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

ఎడిటర్: రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగానీ శ్రీనివాస్ గౌడ్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి12,తరంగాలు**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అడ్డరోడ్డు సెంటర్లో వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఉత్సవాలలో భాగంగా హుజూర్ నగర్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత యువతకు వివేకానందుడు ఆదర్శవంతుడు గా నిలిచాడు అని, వివేకానందుడి మాటల్లో చెప్పాలంటే ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం అని మహానుభావుడు సూచించాడని, ఆయన మాటల అనుసారం ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే అక్కడ యువత ఎంతైనా అవసరమని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని, యువత చెడుదారులు పట్టకుండా, తాము పుట్టిన సమాజానికి సేవ చేయాలని తలంపుతో ముందుకు సాగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ సులువ చంద్ర శేఖర్ , 18వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కుల మల్లయ్య యాదవ్, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రవణ్ యాదవ్, పట్టణ టౌన్ యూత్ అధ్యక్షులు రేడపంగు రాము, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కస్తాల సైదులు, యూత్ నాయకులు కస్తాల రవీందర్ , ఉండేటి కిషోర్ ,నాగన్న తదితరులు పాల్గొన్నారు..

# బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం 300 కోట్ల రూపాయలతో గడ్డిపల్లి లో అంతర్జాతీయ స్థాయి లో పోటీ పడేలా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల





**-నేరేడుచర్ల షాదీఖానా నిర్మాణానికి 75 లక్షలు మంజూరు.**
**-సంక్రాంతి తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు.**
**-వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12000,రైతు కూలీలకి 12000.**
**-నేరేడుచర్ల మండల పరిధిలో 18.58 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి**
**-నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి12,తరంగాలు**

బడుగు బలహీన వర్గాల పిల్లలు అంతర్జాతీయ స్థాయి లో పోటీపడేలా గడ్డిపల్లి గ్రామంలో 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకి శంఖుస్థాపన చేసుకున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.18.57 కోట్ల రూపాయల తో పలు అభివృద్ధి పనులకి నేరేడుచర్ల మున్సిపాల్టీ, అలాగే మండల పరిధిలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేశారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో టి ఫిడీసీ నిధులు 2.79 కోట్ల రూపాయలతో శివాలయం బైపాస్ ఆర్చి వద్ద జాన్ పహాడ్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి హుజుర్నగర్ ఆర్ అండ్ బి రోడ్డు కి మంత్రి శంఖుస్థాపన చేశారు. జాన్ పహాడ్ రోడ్డులో 52 లక్షల రూపాయలతో జాన్ పహాడ్ రోడ్డు నుండి పి హెచ్ సి సెంటర్ వరకు సి సి రోడ్డు,అలాగే 1.50 కోట్లతో హిందూ స్మశాన వాటిక నుండి మెయిన్ రోడ్డు వరకు సి సి రోడ్ నిర్మాణ పనులకి ,1.50 కోట్ల రూపాయలతో నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో సి సి రోడ్లు, డ్రైనేజి ల నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు.జాన్ పహాడ్ రోడ్డు లోగల మసీద్ నందు ముస్లిం మత ప్రతినిధులతో ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ముస్లిం ల అభివృద్ధి సంక్షేమం కోసం మా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. నేరేడుచర్లలో షాదిఖానా నిర్మాణానికి 75 లక్షలు మంజూరు చేస్తు స్థలం సేకరించాలని అధికారులకు సూచించారు.నేరేడుచర్ల మండలం దిర్శించర్ల లో బాపిస్ట్ చర్చి లో క్రైస్తవ మతపెద్దలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మిమ్మల్ని కలవటం చాలా ఆనందంగా ఉందని మీరు ఆయురారోగ్యలతో సుఖ సంతోషాలతో జీవించాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.దిర్శించర్ల గ్రామ పంచాయతీ వద్ద 3.38 కోట్ల రూపాయలతో దిర్శించర్ల నుండి ముత్యాలమ్మకుంట వరకు బి టి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ దిర్శించర్ల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.1.39 కోట్ల రూపాయలతో నేరేడుచర్ల మార్కెట్ వద్ద మార్కెట్ నుండి జాన్ పహాడ్ రోడ్డు వరకు సి సి రోడ్డు నిర్మాణ పనులకి, 38 లక్షల రూపాయలతో మార్కెట్ నుండి యన్ టి ఆర్ నగర్ వరకు సి సి రోడ్డు నిర్మాణ పనులకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.తదుపరి శిశు మందిర్ వద్ద 30 లక్షల రూపాయలతో గ్రంథాలయ నిర్మాణ పనులకి,2.84 కోట్ల రూపాయలతో ఆర్ 3 కాల్వ నుండి ఆరవ వార్డ్ కల్వర్ట్ వరకు,40 లక్షల రూపాయలతో టౌన్ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు.తదుపరి నేరేడుచర్ల పరిధిలో శాంతినగర్, కమలానగర్ లలో 2 కోట్ల రూపాయలతో సి సి రోడ్డు నిర్మాణ పనులకి శంకుస్థాపన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేశారు.నేరేడుచర్ల మండల పరిధిలో పలు గ్రామాలలో మంజూరైన ఎం జి యన్ ఆర్ జి ఎస్ నిధులు 70 లక్షలతో నిర్మించే సి సి రోడ్డు పనులకు కల్లూరు గ్రామం లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ సంక్రాంతి తరువాత వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12000 రైతు భరోసా ద్వారా అందజేస్తామని, స్వతంత్ర భారతదేశం లో ఎక్కడ లేని విధంగా రైతు కూలీలకి 12000 అందజేస్తామని, అర్హులైన అందరికి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు ఇస్తామని, ప్రతి వ్యక్తికి 6 కేజీల సన్నబియ్యం ఇస్తామన్నారు.బి సి ల కొరకు కుల గుణన, ఎస్ సి ల వర్గీకరణ, ఆర్ టి సి లో మహిళలకు ఉచితంగా ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్, 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ సేవలు చేపడుతు ఇలా అన్ని వర్గాల సంక్షేమం,అభివృద్ధి కొరకు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం నిజాయియితీగా, పారదర్శకంగా 24 గంటలు పనిచేస్తుందని ఇలా ఒక్క సంవత్సరం కాలంలో ఇంత అభివృద్ధి, సంక్షేమం చేపట్టడం నా 30 సంవత్సరాల రాజకీయ చరిత్రలో చూడలేదని మంత్రి తెలిపారు. కోదాడ హుజూర్ నగర్ ప్రాంతాల ప్రజలు చూపెడుతున్న అభిమానాన్ని, ఆప్యాయతలను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి రుణం కోసం తీర్చుకుంటానన్ని మీకు ఏ సమస్య ఉన్న మీ ఉత్తమన్నకి చెప్పాలని తెలిపారు.తదుపరి కబడ్డీ పోటీలను ప్రారంభించి వీక్షించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ యువత చదువు తో పాటు ఆటలపై శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఇంచార్జి ఆర్ డి ఓ సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూర ప్రకాష్ , వైస్ చైర్మన్ సరిత,ఆర్ & బి ఈ ఈ సీతారామయ్య,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ,తహసీల్దార్ సైదులు, వ్యవసాయ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి ఆర్ & బి డి ఈ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ నమూనా ఇల్లు..

**-తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూనా ఇల్లు గత నెల డిసెంబర్ 13వ తారీకున మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా భూమి పూజ చేయడం జరిగింది...**

**పాలేరు ఆర్సీ. 12జనవరి(తరంగాలు)**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జనవరి 13వ తారీకు వరకు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అధికారులకు ఆదేశించడం జరిగింది.చెప్పిందే తడవుగా రాత్రనకా పగలనకా అహర్నిశలు కష్టపడి ఇచ్చిన మాట ప్రకారం భోగి పండుగ రోజున మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ నమూనా ఇళ్లను ప్రారంభించడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ఇందిరమ్మ నమూనా ఇల్లును పాలేరు నియోజకవర్గంలో ప్రారంభించడంతో పాలేరు నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు...






# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



**మఠంపల్లి, జనవరి12, తరంగాలు**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పీటలపై పాల్గొన్న దంపతులు రామచంద్రాచార్యులు, వెంకట శివ కుమార్ దంపతులు పాల్గొన్నారు.

# సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

**-యుఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రావణ్**




**కేసముద్రం, జనవరి 12,( తరంగాలు)**

కేసముద్రం మండలం న్యూస్:-యుఎస్ఎఫ్ఐ కేసముద్రం మండల వ్యాపితంగా సర్వే నిర్వహించడం జరిగిందని యు ఎస్ ఎఫ్ ఐ కేసముద్రం మండల కార్యదర్శి శ్రావణ్ మాట్లాడుతూ అన్నారు కేసముద్రం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సంక్రాంతి సెలవుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు సెలవు ప్రకటించిన సందర్భంగా కొన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా విద్యార్థులకు సెలవులు ప్రకటించకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారి పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని శ్రావణ్ మాట్లాడుతూ అన్నారు లేనియెడల యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల ఎదుట ధర్నా నిర్వహిస్తామని శ్రావణ్ డిమాండ్ చేశారు ఆ పాఠశాలను రద్దు చేసేవరకు ఉద్యమాన్ని విరమించమని నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు సందీపు సుధీర్ మోహను లాలు బానోతు సందీప్ గుగ్గిళ్ళ ప్రవీణు ప్రణయ్ కార్తీక్ సుధీర్ సన్నీ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను అందరించాలి



**మఠంపల్లి, జనవరి12,తరంగాలు**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి అల్లిపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కబడ్డీ పోటీల నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీల్లో విశిష్ట అతిథిగా అల్లిపురం మాజీ ఎంపిటిసి లక్ష్మీభరత్ నాయక్ పరిచయ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. క్రీడాకారులకు మనిషి జీవితంలో క్రీడలు చాలా ప్రాముఖ్యతమని మనకు ఆనందాన్ని ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయని క్రీడాకారులతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.అదేవిధంగా క్రీడాకారులకు గ్రామ ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బి జె పి మండలఅధ్యక్షులు గా శివ



**మఠంపల్లి, జనవరి12,తరంగాలు**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గా మండలంలోని మట్టపల్లి గ్రామానికి చెందిన బొమ్మనబోయిన శివను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారిచేశారు. ఈసందర్భంగా శివ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో భాద్యతలు అప్పగించిన మాజీఎమ్మెల్యే, నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి శానంపూడి సైదిరెడ్డి కి, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి కి, నియోజకవర్గఇంచార్జి చల్ల శ్రీలత రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.


# నంది పురస్కారం అందుకున్న వరంగంటి రాఘవేంద్రాచార్యులు.



**కేసముద్రం, జనవరి 12( తరంగాలు)**

కేసముద్రం మండలంలోని అర్పణ పల్లి గ్రామానికి చెందిన జ్యోతిష్య పురోహితులు వరంగంటి రాఘవేంద్ర చార్యులు హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో శనివారం జరిగిన తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు 2025 తెలుగు వెలుగు నంది పురస్కార మహోత్సవంలో నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించినందుకు తెలుగు వెలుగు సాహితీ వేదిక వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ తెలుగు వెలుగు వ్యవస్థాపకులు పోలోజు రాజ్ కుమార్ ,విశ్వ కళా విరాట్ బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ, కవి గుర్రం జాషువా వారసురాలు అమృత పూడి రేవతి సాహితీ వేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ఆలేరు ఆర్సీ, జనవరి 12(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కూరెళ్ల 1999– 2000 10th బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 25 సంవత్సరాలు సిల్వర్ జూబ్లీ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించడం జరిగినది. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి స్కూల్ కి ఆర్చ్ కట్టించడం జరిగింది. పూర్వ విద్యార్థులు భాష బోయిన ఉప్పలయ్య, తడిసిన మల్లారెడ్డి, సామ అశోక్ రెడ్డి, కలవల వెంకటేష్,ఎరుకల రవి,బండి ఉప్పలయ్య,ఎరుకల అరుణ్ కుమార్,కొట్టురు నవీన్ కుమార్,కొంపెల్లి వెంకన్న అందరు కలిసి ఘనంగా నిర్వహించడం జరిగినది. స్కూల్ కి ఉన్న చిన్న చిన్న సమస్యలను తీరుస్తామని హెడ్మాస్టర్ కి మాట ఇవ్వడం జరిగినది.

# రేవంత్ రెడ్డిపై కంచర్ల రామకృష్ణ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన యూత్ కాంగ్రెస్



**ఆలేరు ఆర్సీ, జనవరి 12(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఇందిర కాంగ్రెస్ భవనంలో ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మంగ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భువనగిరి బిఆరెస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పదే పదే రండా అంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కండిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే బిఅరెస్ నాయకులు ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేసే నాయకులతో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, రెండు లక్షల వరకు ఋణమాపి చేసిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. భువనగిరిలో రామకృష్ణ రెడ్డి వ్యాఖ్యలకు స్పందించిన అక్కడి యూత్ కాంగ్రెస్ నాయకుల వలె రాష్ట్రంలో ఎక్కడ అయిన కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా అనుచిత వ్యాఖ్యలు చేసి ,ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే యూత్ కాంగ్రెస్ నాయకులు ఊరుకునేది లేదని బిఆరెస్ నాయకులకు, కంచర్ల రామకృష్ణ రెడ్డిని ఖభార్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మంగ కిరణ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు బండపల్లి మహేష్, యాదగిరిగుట్ట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మోటే అరవింద్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్రె రమేష్, కర్రె అజయ్, కోరుటూరి సతీష్, గండి కోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు.





**-అతిథి మర్యాదలు..ఆత్మీయ పలకరింపులు..**
**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.**
**-గురువులకు ఘన సన్మానం.**
**-కార్యక్రమానికి 5 వేల మంది హాజరు.**

**పినపాక ఆర్ సి /తరంగాలు**

మండలంలోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గత 50 ఏళ్లలో ఆ పాఠశాలలో విద్యనభ్యసించి, హాజరైన వారికి పూర్వ విద్యార్థుల కార్య నిర్వాహక కమిటీ మర్యాదలు చేశారు. వచ్చినవారు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ ఎస్ బ్రహ్మారెడ్డి మాట్లాడారు. జాతీయ స్థాయిలో అత్యున్నత సర్వీసుల్లో సేవలంది స్తున్న ఐఆర్ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్, జడ్పీ సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న హరిహరనాథ్, ఎన్నారైలుగా స్థిరపడ్డ కంది విశ్వ భరత్ లతో పాటు, పలువురు వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులుగా, వ్యాపార వేత్తలు, ప్రజా ప్రతినిధులుగా ఈ పాఠశాల నుంచి చదువుకుని మంచి ప్రయోజకులు గా తయారయ్యారన్నారు. అనంతరం ఐ ఆర్ ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్ లు మాట్లాడారు. ఈ పాఠశాల నుంచి ఎంతో మంది విద్యావంతులు అత్యున్నత స్థాయిలో ఉన్నారని, భవిష్యత్తులో భవిష్యత్తులో ఇంకా ఎందరో విద్యావంతులు తయారు కావాలనే సదాశయం తో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు శాశ్వత క్రీడా మైదానాన్ని కూడా కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల లో పని చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి సుమారు 5000 మంది హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

# 18న కొత్తగూడెంలో జరిగే ఐఎఫ్ టి యు కార్మిక సంఘ విలీన సభను జయప్రదం చేయండి.

**-శివారపు శ్రీధర్ ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి**



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 12 (తరంగాలు)**

భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టీ యు) మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ అధ్యక్షతన మహబూబాబాద్ బట్టు అంజయ్య (సురేష్) భవన్ లో ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.బావసారూప్యత కలిగిన రెండు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్ టి యు లు ఈనెల 18న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విలీనం కానున్నాయి. ఐక్యత సభ నిర్వహిస్తున్నట్లు, ఆ సభకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం హాజరుకావాలని ఐ ఎఫ్ టి యు పిలుపునిస్తోంది. ఈ సమావేశం లో విలీన సభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ 1978లో గౌహతిలో ఐ ఎఫ్ టి యు ఉన్నతమైన రాజకీయ లక్ష్యంతో,విశాల కార్మిక క్షేత్రంలో ఆవిర్భవించిందని నాటి నుండి కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై సమర శీల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు కార్మిక వర్గపు మౌలిక లక్ష్యాలను విస్మరించి వ్యవహరిస్తున్నాయని ఈ నేపథ్యంలోనే ఐ ఎఫ్ టి యు ఏర్పడి బలమైన విప్లవ కార్మిక ఉద్యమ నిర్మాణం కోసం, విస్తరణకై కృషి చేస్తుందని అన్నారు. ఆనాటి నుండి అనేక ఆటుపోట్ల ను ఎదుర్కొంటూ చీలికలకు కూడా గురైందని, దేశ కార్మిక వర్గం ప్రతికూల పరిస్థితుల లో రెండు ఐఎఫ్ టి యు లు విలీనం కానున్నాయని అన్నారు. దేశంలో శాశ్వత స్వభావం కలిగిన పనులలో కూడా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ తాత్కాలిక కార్మికులను వినియోగిస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని, కనీస చట్టబద్ధ హక్కుల ను నిరాకరిస్తున్నారని దీనితో పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందని అన్నారు.రాష్ట్రంలో ఆటో, మోటార్,హమాలీ కార్మికులు లక్షలాది మంది ఉన్నారని వీరికి సమగ్రమైన చట్ట బద్ద హక్కులు కల్పించాలని,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో గ్రామపంచాయతీ, అంగన్వాడి, ఆశా వర్కర్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ అప్పులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఏపూరి వీరభద్రం, హలవత్ లింగ్యా, సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు, బట్ట మేకల రాజు, తెల్లబోయిన లక్ష్మయ్య, మహమ్మద్ మదర్, కట్ల నాగరాజు, అల్లి ఏకాంబరం, పులిగిల్ల బాలమల్లు, ఐలబోయిన నరేష్, పిన్నోజు చంద్రమౌళి, బబ్బురు వెంకన్న, తేజావత్ శోభన్, భూక్య రాము,తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద జయంతినీ ఘనంగా నిర్వహించిన ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ

**ఆలేరు ఆర్సీ, జనవరి 12(తరంగాలు):**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఆదివారం రోజు స్వామీజీ వివేకానంద జయంతినీ ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకల బాలు యాదవ్ ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ 1893 సెప్టెంబర్ 11వ తేదిన విశ్వ వేదికపై స్వామీ వివేకానంద అంటే విశ్వ మత మహాసభలు, విశ్వ మత మహాసభలు అంటే వివేకానంద అనేంత గొప్పగా చరిత్రలో పర్యాయ పదాలుగా మారిపోయింది అని అన్నారు. మహోన్నత ప్రాచీన భారతీయ సంస్కృతి దేశభక్తిని జాతీయ భావాన్ని ప్రతి ఎదలో ప్రతి ధ్వనించేట్లు చేసిన మహనీయుడు విలక్షణ జీవన శైలీ అవధులు లేని త్యాగం నిర్విరామ కృషి, అంతులేని వాత్సల్యం పరిపూర్ణమైన వివేకం పోరాటపటిమ విశిష్టమైన ఆయన సేవలు నేటి యువతకు మార్గదర్శకం అని అన్నారు.తన రచనల ద్వారా ప్రసంగాల ద్వారా మా కాలపు యువతని ప్రభావితం చేసినట్లు దేశంలో ఏ ఇతర నాయకులు చేయలేదు. ఆయన బోధనల నుండి మన దేశ ప్రజలు పూర్వమేన్నడు లేని ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మ గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని సమకూర్చుకున్నారు. స్వామీజీ సందేశం మానవునిలో నిద్రాణమై ఉన్న దైవత్వాన్ని మేల్కొల్పి, అపరిమిత శక్తుల్ని జాగృతం చేషింది,ఆయన దివ్యమైన ఆలోచన శక్తి ప్రపంచ దేశాల్లో అన్ని మతాల వారిని ఆయన యొక్క ప్రసంగం ఎంతటి వారినైన అలరించీ ప్రభావితం చేసింధని, అట్లనే ఆయన్ని ఆ రోజుల్లో లైటింగ్ ఆరేటర్ అని పిలిచేవాల్లని, స్వామి వివేకానంద మాటలు గుర్తు చేసుకునీ ఆదర్శంగా తీసుకుంటే యువత శక్తిమంతంగా తయారవుతారని తెలియజేశారు. మండల నాయకులు హన్మగంటి రాజు, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సిరెడ్డి, బండారి సుధాకర్ పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపాలి









**ఆలేరు ఆర్సీ, జనవరి(తరంగాలు):** సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రధానోత్సవం చేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్.భువనగిరి పట్టణ 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మహిళలు ఎంతో చక్కగా సంక్రాంతి పండుగను ప్రతిబింబించే విధంగా వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేసి మాట్లాడుతూ రైతులు ఆరు కాలం శ్రమించి పండించిన పంటను ఇంటికి తీసుకొచ్చి సంక్రాంతి పండుగ రోజు ఇంటికి కానుకలుకు వచ్చినట్లుగా భావిస్తూ మహిళలు రంగురంగులతో రంగవల్లికలు వేసిన ముగ్గులలో గొబ్బెమ్మలు పెట్టి రైతు పండించిన ధాన్యాన్ని ముగ్గులలో పెట్టి భగవంతుని ప్రార్థిస్తుంటారు. మన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలిసేటట్లుగా ఈముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలోనే ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లు విధంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వంటింటి గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం పది లక్షల వరకు పెంచి పేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకొనే విధంగా వెసులుబాటు కల్పించడం, ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం అలాగే 22 వేల కోట్లు రైతు రుణమాఫీ చేయడం అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగింది. మరియు ఈ నెల 26వ తేదీన 12 వేల రూపాయలు రైతు భరోసా అందిస్తామని రేషన్ కార్డులు లేని నిరుపేదలకు రేషన్ కార్డులు అందించడం మరిన్ని ఇంకా సంక్షేమ పథకాలు అమలు చేస్తా అని చెప్పి నిరంతరం ప్రజల మధ్యలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి 23వ వార్డు ప్రజలు అండగా ఉండాలని కోరడం జరిగింది. ముగ్గుల పోటీలలో 86 మంది పాల్గొనగా మొదటి బహుమతి జాలిగం సౌమ్య, రెండవ బహుమతి సిరిపంగ జైత్ర, మూడవ బహుమతి బర్రె భవ్యశ్రీ మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు, రిటైర్డ్ ఎంఈఓ బండారు రవివర్ధన్, బర్రె ప్రభాకర్, గోపి, బాబు, కసరబోయిన సాయి, మల్లేష్, నరేందర్, బుషపాక రవి, గొంగటి నర్సింగరావు, సుధాకర్, బర్రె స్వామి, బాబి, సాయి, బర్రె కోటేష్, ప్రవీణ్, రాము,నరసింహ, యాదగిరి, బాసాని అనిత, ఎడ్ల రుక్మిణి, దర్గాయి నికిత ,గొంగటి పరమేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలో సంక్షేమం అనేది నిరంతర ప్రక్రియ

-మొదటి విడతలో లబ్ధి చేకూరని వారికి తరువాత విడతల్లో లబ్ధి

-అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం

-ఈ నెల 26నుంచి ప్రతిష్టాత్మకంగా మరో నాలుగు హామీలు అమలు

-అర్హత ఉండి ప్రజాపాలన యాప్ లో నమోదు కానీ దరఖాస్తులు మ్యానువల్ గా నమోదు

-తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కాంగ్రెస్ హయంలో సంక్షేమం అనేది నిరంతర ప్రక్రియ అని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.అనివార్య కారణాలరీత్యా మొదటి విడతలో అర్హత ఉండి లబ్ధి చేకూరని వాళ్లకు తరువాత విడతల్లో లబ్ధి చేకూరుతుందనే భరోసా అధికారులు ఇవ్వాలన్నారు.ఈ నెల 26వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలు కానున్న నేపథ్యంలో హన్మకొండలోని ఐడీవోసీలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నతాధికారులు,మంత్రులు సీతక్క, కొండా సురేఖ,ఎంపీ పోరిక బలరాం నాయక్,స్థానిక ఎమ్మెల్యేలు,ఇతర కార్పొరేషన్ల చైర్మన్లతో పథకాల అమలులో అవలంభించాల్సిన విధి విధానాల పై ముందస్తు సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయా జిల్లాల కలెక్టర్లు ,అసిస్టెంట్ కలెక్టర్లు,ఇతర శాఖల అధికారులు పథకాల అమలు నేపథ్యంలో అర్హుల ఎంపిక ప్రక్రియలో అవలంభిస్తున్న విధి విధానాలను తొలుత వివరించారు.ఇందులో భాగంగా పలువురు అధికారుల,ప్రజాప్రతినిధుల సందేహాలను మంత్రి పొంగులేటి నివృత్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పేదోడి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తి అయిందని పేర్కొన్నారు.గడిచిన సంవత్సర కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసామని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మరికొన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజల దరి చేర్చాలనే సదుద్దేశంతో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పైన పేర్కొన్న నాలుగు సంక్షేమాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసుకోబోతున్నామని అన్నారు.అర్హత ఉండి రేషన్ కార్డుకు కానీ,ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియకు కానీ ఏదైనా కారణాల రీత్యా యాప్ లో నమోదు కాకపోతే వాటిని మ్యానువల్ గా నమోదు చేసుకుని తరువాత విడతల్లో వారికి లబ్ధి చేకూరుతుందనే భరోసా ముందుగానే ఇవ్వాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేకూరాలని సూచించారు.పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ ఉండాలన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్క అధికారులు, సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాలు



**ఆలేరు ఆర్సీ, జనవరి 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ భారత యువతలో చైతన్యాన్ని రగిల్చి, సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసి దేశ ఔన్నత్యాన్ని చాటిన శ్రీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం రోజు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమార స్వామి,జిల్లా కిసానమోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ , మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, ఆత్మకూరు టౌన్ అధ్యక్షులు లోడి వెంకటయ్య ,బూత్ అధ్యక్షులు యస వెంకటరెడ్డి,యస శ్రీనివాసరెడ్డి,స్వామి తదితరులు పాల్గొన్నారు.


# క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించిన మాజీమంత్రి



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి12,తరంగాలు** సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సూర్యాపేట జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి వైట్ హౌస్ లో పి ఆర్ టి యు ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ డైరీ ని ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి మాజీమంత్రి ని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పీసీసీ సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణరెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గూగులతో తవూర్య, మామిడి వెంకన్న, దయాకర్, శబుద్దీన్, మహేష్, చెవు గాని వెంకయ్య, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, జ్యోతుల చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, వెంకట్ నారాయణ, రామలింగారెడ్డి, తంగెళ్ల వాసుదేవ రెడ్డి, వెంకటరెడ్డి, కిరణ్, రవీందర్, ఇంద్రారెడ్డి, సైదులు, మధు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీలత, సునీత, రమాదేవి, రజిత, మంజుల, సరస్వతి, ప్రమీల, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సకల మానవాళికి వివేకానందుని బోధనలు శిరోధార్యము

ఎస్ ఆర్ కె వి ప్రధాన చార్యులు బండి రాజుల శంకర్



**ఆలేరు ఆర్సీ, జనవరి 12(తరంగాలు):** యువత వివేకానందుని బాటలో నడవాలని విద్యావేత్త, ఎస్ఆర్ కెవి ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద కూడలిలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు తమ శక్తిని మరచిపోయి, బలహీనపడి నిర్వీర్యమౌతున్నారని, పిరికితనమును వీడి ధైర్యంతో ముందుకేగాలని బోధించిన వివేకానందుని మాటలను మరచిపోవద్దని గుర్తు చేసారు. విదేశీ భావజాలానికి బానిసలై దేశభక్తిని, స్వాభిమానాన్ని వదలుకోవద్దన్న వివేకానందుని బోధనలు మనకు శిరోధార్యమని శంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు చిరిగె శ్రీనివాస్, కటకం నాందేవ్, గంగేశ్, సృజన్, కామటికారి కృష్ణ, నరేందర్, అనిల్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, హేమలత, మౌనిక, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గౌడ కంఠం జాతీయ మాసపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు ఆర్సీ, జనవరి 12(తరంగాలు):** గౌడకంఠమ్ జాతీయ మాస పత్రిక క్యాలెండరుని ఆవిష్కరణ చేస్తున్న పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ కార్యక్రమంలో గౌడ్ హాస్టల్ అధ్యక్షుడు మోతె చక్రవర్తి గౌడ్ , కాంగ్రెస్ ముఖ్య నాయకులు అద్దంకి దయాకర్ , జె ఎస్ ఆర్ గ్రూప్ సన్ సిటీ అధినేత డా. జడపల్లి నారాయణ గౌడ్, ఆర్టీసీ రిటైర్డ్ కంట్రోలర్ నోముల స్వామి గౌడ్, గౌడకంఠమ్ జాతీయ మాస పత్రిక ఎడిటర్ నోముల సిద్దూ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులందరికీ భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు

**-నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి**



**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 12 (తరంగాలు)** మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మకర సంక్రాంతి నాయి బ్రాహ్మణుల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండి సుఖ శాంతులతో జీవించాల నీ నాయి బ్రాహ్మణ రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు అందరూ, ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ లోనీ నాయి బ్రాహ్మణులు అందరూ అన్ని రంగాలలో,అభివృద్ధి జరగాలనీ,పాడిపంటలతో, పండుగలన్నీ ఆనందంగా జరుపుకోవాలని, నాయి బ్రాహ్మణులు ఐక్యమత్యంతో ఉండాలని,ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ పండగలను జరుపు కోవాలన్నారు.ప్రధానంగా ఈ పండగ సందర్భంగా పతంగులు ఎగురవేసే టప్పుడు ప్రతి ఒకరు జాగ్రత్తలు,నిబంధనలు పాటించాలని సూచించారు. నాయి బ్రాహ్మణులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐదవ తరగతి ఎంట్రెన్స్ ఎగ్జామ్ పోస్టర్ ఆవిష్కరణ



**పరకాల జనవరి 12 తరంగాలు** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ పరకాల మరియు ఆత్మకూరు గురుకులాల్లో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి పాల్గొని, పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గురుకులాల్లో చదువుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు అంకితభావంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో ఇదివరకే కాస్మోటిక్ చార్జీలు పెంచడం వారికి అన్ని రకాల నెలకు నాలుగు సార్లు మటన్, చికెన్ వంటి ఆహారం తెలంగాణ ప్రభుత్వం అందించడం వల్ల విద్యార్థిని విద్యార్థులు మంచి ఆయురారోగ్యాలతో ఉత్సాహంగా ఉండాలని,వాటిని సద్వినియోగం చేసుకోగలరని, అంతేగాక పరకాల నియోజకవర్గంలో మన ప్రియతమ నాయకుడు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతూ అలాగే గురుకులాలను కూడా ఒక స్థాయికి చేర్పించే రీతిలో పనులు చేపడుతున్నారని, అంతేకాక పరకాల నియోజకవర్గం కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ గురుకులంలో కూడా త్వరలో ప్రారంభించబోతున్నారని అందువల్ల చదువుకునే అన్ని వర్గాల వారు వినియోగించుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి -చంద్రమౌళి, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి అల్లం శ్రీరామ్, యూత్ కాంగ్రెస్ పరకాల మండల అధ్యక్షుడు దొమ్మటి కృష్ణకాంత్(నాని), పరకాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ సుమన్, యూత్ కాంగ్రెస్ నాయకులు దుప్పటి రాజేష్, మాచబోయిన అజయ్ పరకాల సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, రాజేష్ , చెరుపెల్లి అరుణ్ పరకాల ఆత్మకూర్ గురుకులాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం.





**-రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖమాత్యులు జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 12 (తరంగాలు)** హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ (సితక్క), రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, షేక్ రైజ్వాన్ బాషా, దివాకర, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, ఐటిడిఎ పి ఓ మిశ్రా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కే. వీరబ్రహ్మాచారి ఆరు జిల్లాల ఆదనవు కలెక్టర్లు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్ డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీఏవో విజయనిర్మల, ఏ డి ఎస్ ఎల్ ఆర్ నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతోనే నియోజకవర్గం సస్యశ్యామలం....

**-తెచ్చినవి దొంగ జీవోలు అయితే టెండర్లు ఎలా దక్కించుకుంటున్నావు అని ఎమ్మెల్యేకు సూటి ప్రశ్న....**

**-పాకాల కట్ట మైసమ్మకు పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది.**





**నర్సంపేట జనవరి 13 తరంగాలు:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో గత ప్రభుత్వంలో గోదావరి జలాలతో చెరువుల నింపి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశామని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో గోదావరి జలాలు అడుగుపెడుతున్న దబ్బవాగు మరియు పాకాల చెరువు కట్టపై ఉన్న కట్ట మైసమ్మకు పూజా కార్యక్రమాలు స్థానిక బి.ఆర్.ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ది మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్ రావు నాయకత్వంలో నియోజకవర్గంలోని పాకాల రంగయ్య చెరువు, మాదన్నపేట చెరువులతో పాటు నియోజకవర్గంలోని వందలాది చెరువులకు గోదావరి జలాల తరలింపు ప్రక్రియను ప్రారంభించి పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేసి 100 శాతం ఒక ఎకరం పంట కూడా ఎండకుండా నీరు అందించిన ఘనత గత బి.ఆర్.ఎఫ్ ప్రభుత్వానిదని అన్నారు. పాకాల ఆయకట్టు రైతులు వారి యొక్క క్షేమాన్ని కోరుతూ రెండో పంటకు ఉపయోగపడే విధంగా పాకాల చెరువుకు మూడు టీఎంసీల నీళ్లు రంగయ్య చెరువు ప్రాజెక్టుకు రెండు టీఎంసీల నీళ్లను అధికారికంగా గత ప్రభుత్వంలోనే కేటాయించబడినవని మొత్తం కలిపి 5 టిఎంసిల నీళ్లతో 60,000 ఎకరాల పంట పండించే అవకాశం ఉందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంత రైతులు ప్రజలు నా వైపు చూడకపోవడం బాధాకరమైన విషయమే అయినప్పటికీ ఆనాటి సంకల్పం ఈరోజు రైతులకు రెండో పంటకు ఉపయోగపడడం చాలా సంతోషంగా ఉందని పెద్ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రైతు భరోసా కింద 15000 ఇస్తామని సంవత్సరం పూర్తి అయ్యాక 12 వేలే ఇస్తామని మాటలు చెప్పడం రైతులను మోసం చేయడమే అవుతుందని అన్నారు. రైతులకు వరి ధాన్యం సన్న రకానికి 500 బోనస్ ఇస్తామని మాయమాటలు చెప్పి ఇప్పటివరకు వారికి బోనస్ వేయకుండా బోగస్ మాటలు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి తప్పించుకున్నాడని మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఊళ్లోకి రాణించే పరిస్థితి లేనందున హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ఎమ్మెల్యే మరియు నాయకులను నిలదీస్తారని భయంతోనే రైతు భరోసా ఇస్తామని డ్రామా చేస్తున్నారని ఎన్నికలు అయిపోయాక అవన్నీ ఏమీ ఉండవని రైతులు గుర్తించాలన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి పాకాల ఆయకట్టులో పండుతున్న పొలాలకు నీళ్లు ఇవ్వడమే కాకుండా ఖానాపురం, నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట మండలంలో ఈ రెండు ప్రాజెక్టుల కింద ఎత్తైన ప్రాంతాలకు కూడా నీళ్లు అందించే సర్వే గతంలోనే పూర్తయిందని రూట్ మ్యాప్ కూడా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ దగ్గర పెండింగ్లో ఉందని వాటిని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పాకాల వాగు మీద మూడు చోట్ల బ్రిడ్జిలు మంజూరు తీసుకొస్తే టెండర్లు అయినటువంటి బ్రిడ్జిల టెండర్లను రద్దు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని టెండర్లు రద్దు కాకుంటే ఇప్పటివరకు బ్రిడ్జిలు కట్టడం పూర్తయ్యే దని అన్నారు. మార్పు కావాలని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే నియోజకవర్గానికి నేను తీసుకువచ్చిన నిధులన్నీ వెనకకు వెళ్లగొట్టడమే మార్పా అని ప్రశ్నించారు. మార్పు అంటే నేను తీసుకువచ్చిన నిధులను ప్రారంభించిన పనులన్నీ రద్దు చేయించి మీ సొంత కాంట్రాక్టర్లకు మీ ఏజెన్సీలకు పనులు దక్కించుకోవడమేనా అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆనాడు నేను తీసుకువచ్చిన జీవోలు అన్ని దొంగ జీవోలు అని కాంగ్రెస్ పార్టీ మూరు?లు సోషల్ మీడియాలో ప్రెస్ మీట్ లలో దుష్ప్రచారం చేశారని మరి ఈరోజు ఆర్ జీవోల పేరు మీదనే మీ సొంత ఏజెన్సీ అయినా శ్రీమాత కన్స్ట్రక్షన్ పేరు మీద వందల కోట్ల రూపాయల పనులను ఎలా దక్కించుకున్నారని ప్రశ్నించారు. మేము తెచ్చిన నిధులతో కాంట్రాక్టు పనులన్నీ మీ సొంత ఏజెన్సీ మీద చేసుకుంటుంటే జీవోలు ఎలా చెల్లుబాటు అవుతున్నాయో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తాగునీటి రంగం విషయంలో డిబిఎం 38 ద్వారా 72 చెరువులను గుర్తించి ప్రత్యేక పోటీల ద్వారా చెరువులను నీళ్లతో సమృద్ధిగా నింపడం జరిగిందన్నారు. వాటి మీద కూడా అధికార పార్టీ నాయకుడు దృష్టి సారించాలని కోరారు. పాకాల వాగు మీద మూడు బ్రిడ్జిల పనులను త్వరలో ప్రారంభించి ఈ సీజన్లో పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జిలు పూర్తి అయితే రైతుల భూములకు రేట్లు పెరిగే అవకాశం ఉందని ప్రజలకు రవాణా పరంగా కనెక్టివిటీ పెరిగి సౌకర్యంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కొత్త నిధులు తీసుకురావడం దేవుడెరుగు నేను గతంలో తీసుకువచ్చిన నిధులను ఖర్చు చేస్తే సరిపోతుందని పెద్ది అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పనులలో జాప్యం జరిగిన నిధులు వెనక్కి వెళ్లినా అడుగడుగునా అధికార పార్టీ నాయకులను నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎమ్మెస్ చైర్మన్ గుగులోతు రామస్వామి మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ పార్టీ నాయకులు, టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలు..



**కేసముద్రం,జనవరి 12, (తరంగాలు)**
రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తండ్రి వేం చెన్న కృష్ణారెడ్డి, సోదరుడు వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలు రెండవ రోజు కొనసాగుతు న్నాయి.ఆదివారం నిర్వహించిన కబడ్డీ పోటీలకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తేరాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, కదిర సురేందర్, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్,అల్లం వెంకటేశ్వర్లు, కన్న యాకయ్య,ప్రముఖ హైకోర్టు న్యాయవాది జలేందర్,తేరాల వీరభద్రం,ఓలం మురళి, దామర కొండ ప్రవీణ్ కుమార్, నాగనబోయిన వెంకటేశ్వర్లు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని నేటి క్రీడలను ప్రారంభించారు. కాగా ఆదివారం సాయంత్రం నాటికి అండర్ 17 బాలుర విభాగంలో 16 జట్లు, బాలికల విభాగంలో 8 జట్లు, సీనియర్ మెన్ విభాగంలో 7 జట్లు, మహిళల విభాగంలో 4 జట్లు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో ఆడుతున్నాయి. ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెడుపల్లి ఐలయ్య, మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొప్పుల శంకర్ తో పాటు పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బహుమతులు అందజేసిన పరకాల మున్సిపల్ చైర్మన్



**పరకాల జనవరి 12 తరంగాలు**
ఆదివారం రోజున పరకాల పట్టణంలో స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన క్రాంతి జ్యోతి ఫౌండేషన్ చైర్మన్ రజిని రుద్రమ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరగగా ఈ పోటీలను పర్యవేక్షించి వారికి బహుమతులు అందజేసిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, పరకాల మున్సిపల్ కౌన్సిలర్స్ పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, పరకాల మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, మాజీ సర్పంచి రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
హన్మకొండ ప్రశాంత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వడ్డేపల్లి పి ఆర్ ఆర్ భవన్ లో నేడు ప్రశాంత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హన్మకొండ జిల్లా రెడ్డి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పత్తి సంపత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రశాంత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం 2012-13 లో 60 కుటుంబాలతో ప్రారంభించుకొని నేటికీ 167 కుటుంబాలు గా ఏర్పడిందని రెడ్డి సంక్షేమానికి కాకుండా మా ప్రశాంత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా ప్రశాంత్ నగర్ లో ఉండబడిన ప్రతి కమ్యూనిటీకి సఖ్యత సంఘ భావము పరస్పర సహకారం అందించే విధంగా పనిచేస్తుందని అన్నారు హన్మకొండ జిల్లాలో ఉన్న రెడ్డి సంక్షేమ సంఘాలకు ప్రభుత్వం నుండి అన్ని సంక్షేమ పథకాలు సహాయ సహకారాలు అందించే విధంగా నా వంతు కృషిగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.అనంతరం 2025,2026 సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా శారు వెంకట్ రెడ్డి,అధ్యక్షులుగా ఎడమ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా పదిరి నర్సింహారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా చెట్టేటి రాం రెడ్డి,సహ కార్యదర్శి గా కటుకూరి అశోక్ రెడ్డి,ట్రెజరర్ గా పిన్నింటి రాజిరెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జన్నపురెడ్డి రాజిరెడ్డి,గంకిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్లు గా నరహరి మహిపాల్ రెడ్డి,చెరుకు రవిందర్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రెడ్డి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## తిరుమలాయపాలెం సమీపంలో మంత్రి పొంగులేటి కారుకు ప్రమాదం

-ఒకేసారి రెండు టైర్లు పేలడంతో కంట్రోల్ తప్పిన కారు

-డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ముప్పు





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అనుమకొండ పర్యటన దించుకొని, హన్మకొండ నుండి ఖమ్మం వస్తుండగా ఆదివారం రాత్రి 08.45 నిమిషాల సమయంలో తిరుమలాయపాలెం సమీపానికి వచ్చేసరికి రెండు తను ప్రయాణం చేస్తున్న కారు రెండు టైర్లు ఒకేసారి పగిలిపోవడంతో తను తనతో ఉన్న పోలీస్ సిబ్బంది గన్ మాన్స్ అందరు కూడా భయభ్రాంతులకు గురయ్యారు. డ్రైవర్ చాకచక్యంతో మంత్రి పొంగులేటి కి పెను ప్రమాదం తప్పింది. టైర్లు మాత్రమే బ్లాస్ట్ అయ్యాయని తెలుసుకున్న సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. తక్షణమే మంత్రి పొంగలేటిని ఎస్కార్ట్ కారులో ఖమ్మం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు.

## అన్న ఆదేశించాడు తమ్ముడు నిర్మించి చూపించాడు

కూసుమంచిలో ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ నమూనా ఇళ్ళు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం కూసుమంచి:**
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూనా ఇళ్ళు గత నెల డిసెంబర్ 13వ తారీకున మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా భూమి పూజ చేయడం జరిగింది.కార్యక్రమంలో మంత్రివర్యులు జనవరి 13వ తారీకు వరకు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డికి ఆదేశించడం జరిగింది.చెప్పిందే తడువుగా రాత్రనకా పగలనకా అహర్నిశలు కష్టపడి ఇచ్చిన మాట ప్రకారం భోగి పండుగ రోజున మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ నమూనా ఇళ్లను ప్రారంభించడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ఇందిరమ్మ నమూనా ఇళ్లను పాలేరు నియోజకవర్గంలో ప్రారంభించడంతో పాలేరు నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## తన బోధనలతో జాతిని జాగృతం చేసిన గొప్ప తత్వవేత్త స్వామి వివేకానంద

లింగంగౌడ్



**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 12(తరంగాలు):**
స్వామి వివేకానంద ఉపన్యాసాలు బోధనలతో జాతిని జాగ్రతం చేసిన గొప్ప తత్వవేత్త అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు యువత మేలుకో ఉన్నత లక్ష్యాలని చేరుకో అనే నినాదంతో యువతలో ఉత్సాహాన్ని నింపారని అన్నారు.అతను ఒక గొప్ప ఆధ్యాత్మిక గురువని భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలా చాటి చెప్పిన సిసలైన దేశ భక్తుడు అని,బ్రతికినంత కాలం ఎంతో ప్రగతిశీల జీవితాన్ని గడిపిన వివేకానంద, దేశంలోని ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలిచారని, స్వామి వివేకానంద ఇచ్చిన ప్రేరణ ఒక్క భారతదేశానికే కాకుండా పాశ్చాత్య దేశాలూ సైతం పాకింది అని వివరించారు. నిరంతరం వెలిగే సూర్యుణ్ణి చూసి చీకటి భయపడుతుందని అలాగే నిరంతరం శ్రమించేవాణ్ణి చూసి ఓటమి భయపడుతుంది అందుకే చేసే ప్రతి పనిని పట్టుదలతో ప్రయత్నం చేసి విజయాన్ని సాధించాలని స్వామి వివేకానంద ఇచ్చిన ప్రేరణతో యువత ముందుకు సాగాలని లింగంగౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంజీవ్ పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ



**నర్సింహులపేట, జనవరి 12 (తరంగాలు ):**
మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆదివారం నోటు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్ మాట్లాడుతూ.. దేశానికి సోనియాగాంధీ కుటుంబం ఎంతో అవసరమని విద్యార్థులు యువకులు చదువుతూనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని ప్రియాంక గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ, మండల సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, గ్రామ ప్రధాన కార్యదర్శి దోమల యాదగిరిగౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్, మండల కార్యదర్శి ఉపేందర్ గౌడ్,మండల సహయ కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ..



**ఆత్మకూరు జనవరి 12 తరంగాలు**
నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం పెంచికలపెట్ ఆత్మకూరు గ్రామాలలో ఇటీవలే మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు జిల్లపెల్లి అచ్చాలు, బాషబోయిన రవి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం ఉదయం పరామర్శించారు. ఈ సంధర్బంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య (సక్సెస్) స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం నగరంలోని సూర్య (సక్సెస్ ) ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు,పాఠశాలలో కేవలం విద్యార్థులే సంక్రాంతి ముగ్గులను వేయడం అందరినీ ఆకట్టుకుంది.సంక్రాంతి వాతావరణం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం విద్యార్థుల తల్లిదండ్రులకు అలరించింది.పాఠశాలలో చదువుకుంటున్న ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో సంక్రాంతి విశిష్టతలను ప్రకటించారు.విద్యార్థులకు భారతీయ సంస్కృతి ,సాంప్రదాయాలను పరిచయం చేయడంతో పాటు వాటి పట్ల అవగాహన కల్పించడం ప్రధాన ధ్యేయంగా సంక్రాంతి సంబరాలను తలపెట్టారు. వీటితోపాటు విద్యార్థుల ఆరోగ్యం పరిరక్షించే విషయంలో సూర్య (సక్సెస్) హైస్కూల్ ఇదివరకే దంత,కంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసింది. పాఠశాలలో కేవలం చదువులు చెప్పటమే కాకుండా సామాజిక బాధ్యతతో విద్యార్థుల అభివృద్ధి సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించి,ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని సూర్య ( సక్సెస్ ) హైస్కూలు యాజమాన్యం భావించటంపై ఖమ్మం సర్వీస్ సర్కిల్ అధినేత నరసింహారావు అభినందనలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దేవరశెట్టి నాగేశ్వరరావు ,పాఠశాల ఇంచార్జిలు కలియర్,రమ్య ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువత వివేకనందను ఆదర్శంగా తీసుకోవాలి.

**బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**





నల్లబెల్లి,జనవరి 12, తరంగాలు:

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో స్వామి వివేకానంద జయంతి, సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి చౌరస్తాలో మండల బిజెపి నూతన అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి తో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువతకు సుస్థిర భవిష్యత్ ఉండడం కోసం స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025 పేరుతో యువజన ఉత్సవాలను ప్రారంభించి ఒక లక్ష యువతను ప్రత్యక్ష రాజకీయాల్లో నిమగ్నం చేయాలని వారికోసం జాతీయ వేదికలను రూపొందిస్తున్నారని అన్నారు. వివేకానంద ఆలోచనలను, జాతీయ భావాలను యువతలో నింపి జాతి నిర్మాణంలో భాగస్వాములను చెయ్యడం కోసం నరేంద్ర మోడీ శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడుక అశోక్ గౌడ్, వెంకటేశ్వరరావు, దయాకర్, విగ్నేష్ గౌడ్ తదితర కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు కందాళ



పాలేరు ఆర్సీ. 12జనవరి (తరంగాలు).

సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి. తెలుగు ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి, మకర సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా పాలేరు నియోజవర్గ ప్రజలందరికీ తెలంగాణ,రాష్ట్రాల వాసులు, వివిధ రాష్ట్రాలు,విదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలుగు వారందరికి కందాళ హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.భోగి మంటలు వేసేటప్పుడు,పతంగులు ఎగరేసే సందర్భాలలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ప్రకటనలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి.యువతకు హితవు పలికారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి సంబురాలను ప్రశాంతంగా జరుపుకో వలసిందిగా .కందాళ ఉపేందర్ రెడ్డి కోరారు.

# లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల విస్తృతికి యువత ముందుకు రావాలి



హన్మకొండ ప్రతినిధి/తరంగాలు

అంతర్జాతీయ లయన్స్ క్లబ్ 320F జిల్లా గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి,లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు యువత ముందుకు రావాలని అంతర్జాతీయ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320ఫ్ జిల్లా గవర్నర్ లయన్ కె.వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.మాజీ ప్రధాని భారతరత్న పి.వి.స్వస్థలం వంగరలోని పి.వి.మనోహర్ రావు వ్యవసాయ క్షేత్రంలో శనివారంనాడు సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన లయన్స్ క్లబ్ థౌజండ్ పిల్లర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సుధీర్గ చరిత్ర కలిగిన లయన్స్ క్లబ్ సామాజిక సేవలతో పాటు అవసరార్థులకు ఎన్నో కార్యక్రమాలు అందించి పేరుగడిస్తున్న సంగతిని గుర్తుచేశారు.క్లబ్ బలోపేతానకి పటిష్ఠమైన సభ్యత్వం ముఖ్యమని ఆర్థికంగా వివిధ రంగాలలో స్థిరపడ్డ వారు లయనిజంలో చేరాలని ఇందులో యువత భాగస్వామ్యం కావాలని వెంకటరెడ్డి పేర్కొన్నారు.జిల్లా ఉప గవర్నర్2 నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ థౌజండ్ పిల్లర్స్ చేస్తున్న కార్యక్రమాల ద్వారా తనకు జిల్లా ఉపగవర్నర్ అవకాశం దక్కిందని సమాజ సేవలో ముందుండే వారికి మరిన్ని అవకాశాలు దక్కుతాయని తెలిపారు.మనం ఎంత సంపాదిస్తామన్నది ముఖ్యం కాదని అందులో కొంత సేవా కార్యక్రమాలకు వెచ్చించాలని కోరారు.భారతరత్న మాజీ ప్రధాని పి.వి.పేర లయన్స్ క్లబ్ శాఖను ఏర్పాటు చేసేందుకు వంగర భీమదేవరపల్లి మండల వాసులు ముందుకు రావాలని సుధాకర్ రెడ్డి సూచించారు.సీనియర్ లయన్ పెద్ది వెంకటనారాయణ గౌడు మాట్లాడుతూ తాను లయన్స్ క్లబ్ థౌజండ్ పిల్లర్స్ చేపట్టిన అనేక కార్యక్రమాలలో భాగస్వామ్యం అయినానని కొన్ని కారణాల వల్ల తన సభ్యత్వం జనగామకు బదిలీ అయిందని తెలిపారు.లయన్స్ క్లబ్ కార్యక్రమాలు భీమదేవరపల్లి మండలంలో విజయవంతంగా కొనసాగడానికి క్రుషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని వంగర గ్రామంలో ఏర్పాటు చేసేందుకు సహకారాన్ని అందించిన సీనియర్ జర్నలిస్టు,సీనియర్ లయన్ పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ లయనిజం వల్ల సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో పరిచయాలు ఏర్పడడం ద్వార ఒక ఆత్మీయ బంధుత్వం ఏర్పడుతుందని ఏ సమస్య వచ్చినా ముందుకు వచ్చే మనస్తత్వం సభ్యుల్లో వుంటుందని తెలిపారు.గత తొమ్మిది సంవత్సరాల క్రితం వంగరలో ఆతిథ్యం యిచ్చిన సంగతి గుర్తుచేశారు.లయనిజంలో వున్న సభ్యులకు వంటగ్యాస్ ప్రమాదాలపై అవగాహన వుండాలని కోరారు.వంటగ్యాస్ భద్రతపై అవగాహన కల్పించే భాద్యతలు లయన్స్ క్లబ్ సంస్థలు తీసుకోవాలని కోరారు.గ్యాస్ లీకేజి సమయంలో టోల్ ఫ్రీ 1906 సమాచారం ఇవ్వాలని, సురక్ష రబ్బరు ట్యూబులు విధిగా వాడాలని దీని కాలపరిమితి ఐదు సంవత్సరాలని రబ్బరు ట్యూబ్ పై తయరీ తేది.కాలపరిమితి తేది ముద్రించబడి ఉంటుందని దానిని గమనించి సురక్ష రబ్బరు ట్యూబులు మార్చాలని సూచించారు.సభాధ్యక్షులు లయన్ చొప్పరి సోమయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ లయన్స్ క్లబ్ క్యాలండెరిక్ ఈవెంట్ల ప్రకారం థౌజండ్ ఫిల్లర్స్ లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.అంతకుముందు క్లబ్ సభ్యులు పేరొందిన వంగర కైలాస కళ్యాణి క్షేత్రాన్ని సందర్శించి అభిషేకాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా మదన్ మోహన్ లయన్ ముఖ్యులను సత్కరించారు. అనంతరం పి.వి.కుమారుడు పి.వి.ప్రభాకర్ రావు ఏర్పాటు చేసిన పి.వి.మ్యూజియం సందర్శించి పి.వి.నరసింహారావు విగ్రహానకి పుష్పాంజలి ఘటించి పి.వి.ఎగ్జిబిట్లను,వాడిన వస్తువులను తిలకించారు .తేనీటీ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపగవర్నర్1 చంద్రశేఖర్ ఆర్యా,సంస్థ కార్యదర్శి వెంకన్న, కోశాధికారి రవి,సీనియర్ లయన్స్ దయాకర్, సంజీవయ్య,వామన్ రావు, సత్యం,ఉపేందర్,పాము సీను, చంద్రశేఖర్, రణధీర్ రెడ్డి,దడిగల సీను,పరికిపండ్ల వేణు,కరుణాకర్ రెడ్డి,తాల్లపల్లి సురేశ్ వంగర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి,భీం రెడ్డి, రమేశ్, మొండయ్య, సతీష్ రెడ్డి,తిరుపతి రెడ్డి, కొత్తకొత్త దేవ స్థాన కమిటీ సభ్యులు శ్రీనివాస్,గోపాల్ రెడి, ముఖేశ్, నర్సయ్య, ప్రభు, బుచ్చిరెడ్డి, సియచ్.గోపాల్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# రిటైనింగ్ వాల్ నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన

**-మంత్రి పొంగులేటి**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

మున్నేరు నది ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూమి సేకరణకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ, భూసేకరణ పనుల పురోగతిపై సమీక్షించారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ వివరాలను,నిర్మాణ పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మున్నేరు నదీ తీరం వెంబడి రూ. 690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని,రెండు వైపులా గోడ నిర్మాణానికి ప్రస్తుత అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి నందు 5.1 కిలో మీటర్లు రూరల్ మండలం వైపు,1.7 కిలో మీటర్ల ఖమ్మం అర్బన్ వైపు నిర్మించవచ్చని అన్నారు.రిటైనింగ్ వాల్ నిర్మాణం ,భూ సేకరణపై పురోగతి వివరాలను ప్రతి రోజూ తెలియజేయాలని అన్నారు.మున్నేరు నది వద్ద క్లియర్ గా ఉన్న 8 కిలో మీటర్ల మేర ట్యాగింగ్ చేయాలని,ఫీల్డ్ లో పెద్ద ఎత్తున అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు ముమ్మరంగా జరిగేలా చూడాలని అన్నారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా తహసిల్దార్ చర్యలు తీసుకోవాలని అన్నారు.జనవరి 15 నుంచి భూ సేకరణ పురోగతిని ప్రతి రోజూ పర్యవేక్షిస్తానని మంత్రి అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పురోగతి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.జూలై 15 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు రోజువారి పనుల పురోగతితో షెడ్యూల్ రూపొందించి జనవరి 16 నాటికి సమర్పించాలన్నారు.ప్రభుత్వ భూములలో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరిగే లోపు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రాధాన్యతతో రెవెన్యూ అధికారులు పని చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వరరావు,ఇఇ అనన్య,ఆర్డీఓ నరసింహారావు,పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్,రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి...**



తరంగాలు/సంగెం

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం చింతలపల్లి, మొండ్రాయి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు బానోతు స్వామి, కడ్దూరి భద్రయ్య,చాతాళ్ళ జనార్ధన్, పరికి వెంకటయ్య కుటుంబాలను పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సారంగపాణి, మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# అప్పటికైనా ఇప్పటికైనా అదిరేది లేదు,బెదిరేది లేదు, జర్నలిస్ట్ ఉపేందర్




**-జిల్లా విద్యార్థి ఉద్యమ ప్రస్థానం నుండి తీహార్ జైలుకు జైత్రయాత్ర**

**-2013లో కెన్నాట్ ప్లేస్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు**

**-13 ఏళ్ల తర్వాత 11 మంది నీ నిర్దోషులుగా తేల్చిన డిల్లి రౌస్ రెవెన్యూ కోర్టు**


**-కరుడుగట్టిన క్రిమినల్స్ తో జైలు జీవితం గడిపిన జర్నలిస్టు,ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి ఉపేందర్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:
ఖమ్మం జిల్లా విద్యార్థి ఉద్యమ ప్రస్థానం క్షేత్ర స్థాయి నుండి తీహార్ జైలు వరకు జైత్ర యాత్రను కొనసాగింది.2013లో జాతీయ విద్యా రంగ సమస్యలు,ఉగ్రవాదని వ్యతిరేకంగా,కేరళ ఉమెన్ చాంది సోలార్ విద్యుత్ స్కామ్ పై కేరళ హౌస్,జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాకు ఎస్ ఎఫ్ ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పిలుపునిచ్చింది.ధర్నా లో ప్రస్తుత ఎంపీ రాజ్య సభ సభ్యులు,ఆనాటి అఖిల భారత అధ్యక్షులు వి శివదాసన్,ఖమ్మం జిల్లా కు చెందిన ప్రస్తుత జర్నలిస్ట్ అప్పటి ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల ఉపేందర్,జేఎన్టీయూ విద్యార్థులతో సహా పలువురు 11 మంది అరెస్టు చేసీ కెనాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి,తిహార్ జైలుకు తరలించారు.13 ఏళ్ళ సుదీర్ఘ కాలం విచారణ జరిపిన ఢిల్లీ రౌస్ రెవెన్యూ కోర్టు 2025 జనవరి 9 న 11 మంది నీ నిర్దోషులుగా తేల్చి తీర్పు ఇచ్చింది.ఖమ్మం జిల్లా నుండి తీహార్ జైలు కి వెళ్ళిన ఏకైక వ్యక్తి ఉపేందర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల మండలం మారుమూల గ్రామం పిని రెడ్డి గూడెం లో జన్మించి పాఠశాల విద్యను ఖమ్మం బజార్ పాఠశాలలో పూర్తి చేసి ఇంటర్,డిగ్రీ శీలం సిద్ధారెడ్డి కళాశాలలో పూర్తి చేసి కాకతీయ యూనివర్సిటీ ద్వారా పీజీ,బీఈడీ పూర్తి చేశారు.పదో తరగతి పూర్తయ్యాక భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ )చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై 2002 నుండి 2015 వరకు పాఠశాల,కళాశాల,హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడారు.విద్యార్థి పోరాటంలో భద్రాచలం నుండి ఖమ్మం నగరం లోని అన్ని స్టేషన్లలో దాదాపు 22 కేసుల నమోదు కబడ్డాయి.తీహార్ జైలు కేసుతో సహా ఖమ్మంలో నమోదైన ఏ ఒక్క కేసు కూడా ఉపేందర్ దోషి గా నిర్ధారించలేకపోయాయి.ఖమ్మం జిల్లా చరిత్రలో ఇప్పటివరకు తీహార్ జైల్లో ఈ ఒక్కరు కూడా జైలు జీవితం గడిపినట్టు రికార్డులో లేదు.కానీ విద్యార్థి ఉద్యమం పోరాటంలో ఖమ్మం జిల్లా నుండి 23 రోజులు జైలు జీవితం కారుడగట్టిన క్రిమినల్స్ తో జైలు జీవితం గడిపారు.అనంతరం కండిషన్ బెయిల్ ద్వారా విడుదల అయ్యి నిరంతరాయంగా కోర్టు వాయిదాలకు ఢిల్లీ రౌస్ రెవెన్యూ కోర్టుకు హాజరయ్యారు.హై కోర్టు న్యాయవాది సుభాష్ చంద్రన్,మాజీ ఎస్ ఎఫ్ ఐ కేంద్ర కమిటీ సభ్యులు,న్యాయవాది కృష్ణ ఎల్ ఆర్,40 మంది పోలీసులను,సాక్షుల అభియోగాలను తిప్పికొట్టారు. అప్పటి సిపిఎం పోలిటీబ్యూరో సభ్యులు,సునీల్ చోప్రా బృందాకరత్ ప్రత్యేకంగా అభినంది సత్కరించారు. అప్పటికైనా,ఇప్పటికైనా అదిరేది లేదు- బెదిరిది లేదు: జర్నలిస్టు ఉపేందర్ ఎస్ఎఫ్ఐ ఇచ్చిన స్ఫూర్తితో అన్యాయాన్ని ప్రశ్నించడం కోసం ఎన్ని కేసులు పెట్టిన,ఎన్ని నిర్బంధాలను ప్రయోగించిన అదిరేది, బెదిరేది లేదన్నారు.ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న ప్రజా జీవితాల్లో మార్పులు లేవాన్నారు.సమస్త సమాజ స్థాపన కోసం దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరప్రాయంగా ఏ రంగంలో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని వదలబోనున్నారు. మమల్ని తీహార్ జైల్లో ఉన్న ప్రొఫెషనల్ కిల్లర్స్ తో నిర్భయ రేపిస్టులతో సమానంగా ఒకే బ్యారక్ వేయడం కొంతా బాధించిందనీ అన్నారు.జైల్లో భగత్ సింగ్, చేగువేరా, లెనిన్ కారల్ మార్క్స్,సుందరయ్యా లాంటి మహనీయులు పుస్తకాలు చదువుతూ మరింత స్ఫూర్తి పొందామని గుర్తు చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలతో నిరుపేదల సొంతింటి కలను తీర్చిన మహనుభావుడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



ఎమ్మెల్యే కెపి.వివేకానంద




కుత్బుల్లాపూర్ తరంగాలు
దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుందిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నందు జరిగిన "డబల్ బెడ్ రూమ్ గృహ ప్రారంభోత్సవ" కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వారు మాట్లాడుతూ... ఇరుకిరుకు గదులు కాకుండా విశాలవంతమైన రెండు పడక గదులతో ఇళ్లను నిర్మించి నిరుపేదల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ది న్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతుల కల్పనతో పాటు బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంబిపూర్ కృష్ణవేణి కృష్ణ గారు, కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, శంకర్ నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ మృతికి కారణాలపై సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి

నంద్యాల తరంగాలు
నంద్యాల పట్టణానికి మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన మున్సిపల్ అధికారులను కఠిన చర్యలు చేపట్టాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు నంద్యాల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ వచ్చినప్పుడు నుండి అవినీతికి అంతులేకుండా పోయిందని గతంలో కొంతమందిని మున్సిపల్ సిబ్బందిని సస్పెండ్ చేసిన మార్పు రాకపోవడం విచారకరమని మా నంద్యాల చెందిన మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ తన సంబంధించిన ఇంటి కి పన్ను వేయాలని కొద్ది నెలలుగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగినాగాని మున్సిపల్



అధికారులకు కనికరం లేక నిర్లక్ష్యంగా వ్యవహరించి అవమాన పరచడంతో మనస్థాపనతో గుండె ఆగి చనిపోవడం బాధాకరమని ఆయన మృతికి ఇన్సాఫ్ కమిటీ సంతాపం వ్యక్తం చేస్తూ ఇందుకు బాధ్యులైన మున్సిపల్ సిబ్బందిని కమిషన్ సస్పెండ్ చేయాలని మున్సిపల్ అధికారులపై దాడులు చేయడం సమంజసం కాకపోయినా ఒంగోలుకు చెందిన వ్యాపారి మున్సిపల్ కమిషనర్ పై దాడి చేయడం అంటే ఇతని ప్రవర్తన పై అతనికి ఎంత విసిగి చెందారో ఇప్పుడు దౌలత్ ఖాన్ మృతి అందుకు నిదర్శనమని వెంటనే జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ దౌలత్ ఖాన్ మృతి పట్ల సమగ్ర విచారణఅందుకు బాధ్యులైన వారిపై కఠించాలని చేపట్టాలని లేనిపక్షంలో.ఇన్సాఫ్ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించ వస్తుందని పై నాయకులు హెచ్చరించారు.

# కోడి పందాలు స్థావరాల పసిగట్టేందుకు డ్రోన్ కెమెరాలు

**కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు పోలీస్ కమిషనర్**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు జిల్లా సరిహద్దులో టాస్క్ ఫోర్స్ బృందాలు మూడు డ్రోన్ కెమెరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్,మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు.ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు,జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు.అదేవిధంగా కోడిపందేలు,జూదం నిర్వహణకు తోటలు,భూములు,గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించామని అన్నారు.డ్రోన్ కెమెరాల ద్వారా కోడి పందెలు,బెట్టింగ్,పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు.గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని,కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.

# 30 రోజులలో 1000 కిలోమీటర్ల లక్ష్యం పూర్తి


**కాజీపేట ఏసిపి తిరుమల రావు చేతుల మీదుగా మెడల్,సర్టిఫికెట్**




హన్మకొండ ప్రతినిధి/తరంగాలు
అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాజిపేట,తిరుమల రావు చేతుల మీదుగా మెడల్,సర్టిఫికెట్ పొందిన మడికొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ నవంబర్ 16వ తారీకు నుండి డిసెంబర్ 15వ తారీకు వరకు కన్నూరు సైక్లింగ్ క్లబ్ కేరళ వారు నిర్వహించినటువంటి ఆన్లైన్ పోటీలలో పాల్గొని, వారు నిర్దేశించిన 30 రోజులలో 1000 కిలోమీటర్ల లక్ష్యం పూర్తి చేయగా వారు పోస్ట్ ద్వారా సర్టిఫికెట్ మెడల్ పంపించగా కాజీపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తిరుమల రావు చేతుల మీదుగా సర్టిఫికెట్ మెడల్ అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ మాట్లాడుతూ...నేను గత మూడు సంవత్సరముల నుండి సైక్లింగ్ చేయడం అలవాటు చేసుకున్నాను ఇప్పటివరకు 14వేల కిలోమీటర్లు పూర్తి చేయగలిగాను.నా వయసు 55 సంవత్సరములు నేను సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నాను అని తెలిపారు.

# యువత వివేకనందను ఆదర్శంగా తీసుకోవాలి.

**బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**



నల్లబెల్లి,తరంగాలు
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో స్వామి వివేకానంద జయంతి, సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి చౌరస్తాలో మండల బిజెపి నూతన అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి తో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువతకు సుస్థిర భవిష్యత్ ఉండడం కోసం స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025 పేరుతో యువజన ఉత్సవాలను ప్రారంభించి ఒక లక్ష యువతను ప్రత్యక్ష రాజకీయాల్లో నిమగ్నం చేయాలని వారికోసం జాతీయ వేదికలను రూపొందిస్తున్నారని అన్నారు. వివేకానంద ఆలోచనలను, జాతీయ భావాలను యువతలో నింపి జాతి నిర్మాణంలో భాగస్వాములను చెయ్యడం కోసం నరేంద్ర మోడీ శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడుక అశోక్ గౌడ్, వెంకటేశ్వరరావు, దయాకర్, విగ్నేష్ గౌడ్ తదితర కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



# విజయ్ ది గోట్ టీవీలో సందడి చేసే టైం ఫిక్స్..!

డిజిటల్ ప్లాట్‌ఫాంలోనూ మంచి స్పందన రాబట్టుకున్న ఈ మూవీ ఇక టీవీల్లో కూడా సందడి చేసే టైం వచ్చేసింది. ఈ మూవీ నిన్న సాయంత్రం 6:30 గంటలకు జీ తమిళ్‌లో ప్రీమియర్ అయింది. అదేవిధంగా జనవరి 14న పొంగళ్ కానుకగా (మంగళవారం) ఉదయం 11 గంటలకు కూడా ప్రీమియర్ కానున్నట్టు ప్రకటించారు. ఇంతకీ ఈ తేదీ తెలుగు ప్రీమియర్‌కు సంబంధించినదేనా..? అనేది క్లారిటీ రావాల్సి ఉంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కించగా.. యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన చిత్రం ది గోట్ . దళపతి 68 గా తెరకెక్కిన ఈ మూవీకి వెంకట్ ప్రభు దర్శకత్వం వహించాడు. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్ పోషించింది. గతేడాది సెప్టెంబర్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు వసూళ్లు చేసింది.

# హాట్ ఫోజులతో హీటెక్కిస్తోన్న వయ్యారి..

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు పాపులర్ హీరోయిన్. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించింది. అతి తక్కువ సమయంలోనే అందం, అభినయంతో తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఈ వయ్యారికి.. ఇండస్ట్రీలో సరైన క్రేజ్ మాత్రం రాలేదు. వరుస సినిమాల్లో నటించినప్పటికీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. దశాబ్దకాలంపాటు సినీరంగాన్ని ఏలిన ఈ వయ్యారి.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. ఎప్పుడూ గ్లామర్ ఫోటోలతో రచ్చ చేసే ఈ బ్యూటీ.. ఇప్పుడు షవర్ కింద స్నానం చేస్తూ ఫోజులకు ఫోజులిచ్చింది. తాజాగా హాట్ ఫోజులతో నెటిజన్స్ మతిపోగొట్టేస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో గుర్తుపట్టారా.. ? తనే హీరోయిన్ శ్రద్ధా దాస్. ప్రస్తుతం ఆమె వయసు 37 సంవత్సరాలు.బాంబేకి చెందిన ఈ బ్యూటీ, సిద్ధూ ఫ్రమ్ సికాకుళం ద్వారా వెండితెరపై అడుగుపెట్టింది. ఈ సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు రావడంతో.. వరుస ఆఫర్స్ అందుకుంది. తన గ్లామర్ ఉపయోగించుకుని అప్పుడప్పుడు అటు హిందీ సినిమాల్లోనూ నటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం,హిందీ భాషలలో నటించిన ఈ అమ్మడుకు స్టార్ స్టేటస్ మాత్రం రాలేదు. ప్రస్తుతం ఆడపాదడపా చిత్రాల్లో నటిస్తున్న ఈ వయ్యారి.. ఇటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. షవర్ కింద నిలబడి నీళ్లలో తడుస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది.





# డాకు మహారాజ్ హిట్ అయితే ఈ అమ్మడికి ధోకా లేనట్టే

శ్రద్ధా శ్రీనాథ్.. మోడల్ గా కెరీర్ ప్రారంభించి ఆతర్వాత హీరోయిన్ గా మారింది ఈ ముద్దుగుమ్మ. శ్రద్ధా శ్రీనాథ్ 2015లో మలయాళంలో వచ్చిన కోహినూర్ సినిమా ద్వారా సినీరంగంలోకి వచ్చింది. 2016లో వచ్చిన కన్నడ చిత్రం 'యూ టర్న్' చిత్రానికి గాను ఆమె ఫిలిం ఫేర్ అవార్డు అందుకుంది. తెలుగులో ఈ చిన్నది నేచురల్ స్టార్ నాని నటించిన జెర్సీ సినిమాతో అడుగు పెట్టింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అంతే కాదు నటనపరంగానూ ,మంచి మార్కులు కొట్టేసింది ఈ బ్యూటీ. ఆతర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంది. తెలుగు, తమిళ్, కన్నడ భాషలతో పాటు హిందీలోనూ నటించింది ఈ ముద్దుగుమ్మ. ఇక తెలుగులో జెర్సీ సినిమా తర్వాత కృష్ణ అండ్ హిజ్ లీలా, సైంధవ్ సినిమాల్లో నటించింది. ఎందుకో ఈ అమ్మడికి తెలుగులో పెద్దగా ఆఫర్స్ రాలేదు. తెలుగులో చివరిగా మెకానిక్ రాకీ సినిమాలో మెరిసింది. ఈ సినిమా అంతగా కట్టుకోలేకపోయింది. ప్రస్తుతం బాలకృష్ణ హీరోగా నటిస్తున్న డాకు మహారాజ్ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. డాకు మహారాజ్ సినిమా హిట్ అయితే శ్రద్ధా శ్రీనాథ్ క్రేజ్ పెరిగిపోతుంది. అలాగే తెలుగులో ఆఫర్స్ కూడా వరుసగా అందుకుంటుంది, మరి ఈ అమ్మడి కెరీర్ కూడా డాకు మహారాజ్ ఎంతవరకు హెల్ప్ అవుతుందో చూడాలి. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. గ్లామరస్ ఫొటోలతో ఆకట్టుకుంటుంది.



# హీరోయిన్ ప్రీతి జింటా ఎమోషనల్ పోస్ట్..

ప్రీతి జింటా.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. రాజకుమారుడు, ప్రేమంటే ఇదేరా సినిమాలతో టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన ఆమె.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా నెట్టింట ఎమోషనల్ పోస్ట్ చేసింది. అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో జరిగిన అగ్ని ప్రమాదంపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. ఇలాంటి రోజు చూడాల్సి వస్తుందని తన కలలో కూడా ఊహించలేదని.. తమ పొరుగువారంతా ఇంతకా బాధపడతారని అనుకోలేదంటూ ట్వీట్ చేశారు. అందరూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపింది.లాస్ ఎంజిల్స్ లో మా చుట్టూ ఉన్నవారిని మంటలు నాశనం చేసే రోజు వస్తుందని నేను అసలు ఊహించలేదు. నేను బతికుండగా ఇలాంటి విషాదం చూస్తానని అనుకోలేదు. నా స్నేహితులు, కుటుంబాలు ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. మన చుట్టూ ఉన్నవారికి జరిగిన విధ్వంసం చూసి నా హృదయం బరువెక్కింది. అక్కడి విధ్వంసం చూస్తుంటే ఎన్నో హృదయ విదాకర దృశ్యాలు చూసి కనిపించాయి. ఈ మంటల్లో సర్వసం కోల్పోయి నిరాశ్రయులైన ప్రజలు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. గాలి త్వరలోనే తగ్గి మంటలు అదుపులోకి వస్తాయని ఆశిస్తున్నాను. వారి ప్రాణాలను కాపాడేందుకు అగ్నిమాపక శాఖ, సిబ్బందితోపాటు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు. అందరూ సురక్షితంగా ఉండండి" అంటూ పోస్ట్ చేసింది. అమెరికాలోని లాస్ ఎంజిల్స్ లో చెలరేగిన కార్చిచ్చులో వేల ఇళ్లు మంటల్లో బూడిదయ్యాయి. ఈ ఘటనలో దాదాపు 13 మంది మరణించగా.. 12000 కంటే ఎక్కువ ఇళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఇదిలా ఉంటే.. ప్రీతి జింటా 2016లో అమెరికాకు చెందిన జీన్ గుడెనఫ్ ను వివాహం చేసుకుంది. అంతకు ముందు చాలా కాలం పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరి రహస్యంగా పెళ్ళి చేసుకున్నారు. ఆ తర్వాత సరోగసీ ద్వారా ఇద్దరు కవలలకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో కలిసి లాస్ ఎంజిల్స్ లో ఉంటుంది. చాలా కాలం తర్వాత సన్నీ డియోల్ హీరోగా నటించిన లాహోర్ 1947 చిత్రంలో నటిస్తుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**